అజిత్ హీరో మాత్రమే కాదు.. అంతకుమించి!
8 లో..

తెలుగు దినపత్రిక RNI APTEL/1999/00110
# కబురు
KABURU TELUGU DAILY


## ఇదండీ..కబురు..



డియర్.. మళ్లీ వస్తనో రానో.. పిల్లల్ని జాగ్రత్తగా చూస్కో!

సంపుటి : 23 సంచిక : 32 | గురువారం జనవరి 16 2025 | ఎడిటర్: శివకుమార్ గౌడ్ | పేజీలు 8 | వెల-5





## నౌకాదళం మరింత బలోపేతం

- అత్యాధునిక ఆస్త్రాల జోడింపు
- యుద్ధనౌకలను జాతికి అంకితం చేసిన మోడీ

**కబురు,ముంబయి, జనవరి 15:**
భారత నౌకాదళ అమ్ముల పొదిలో మరో మూడు అస్త్రాలు చేరాయి. అధునాతన యుద్ధ నౌకలు, ఐఎన్ఎస్ సూరత్, ఐఎన్ఎస్ నీలగిరి, జలాంతర్గామి ఐఎన్ఎస్ వాఘ్షీర్‌లను బుధవారం నౌకాదళంలో ఛేర్చుకున్నారు. ముంబయిలోని నేవల్ డాక్‌యార్డ్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ హాజరై.. యుద్ధ నౌకలను జాతికి అంకితం చేశారు. వీటి రాకతో నౌకదళ బలం మరింత పటిష్టం కానుంది. ఆయుధ తయారీ, సముద్ర భద్రతలో అగ్రగామి కావాలని ముందుకుసాగుతున్న భారత్ లక్ష్యసాధనకు ఇది పెద్ద ముందడుగుగా నిలిచింది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'దేశ రక్షణలో సైనికుల సేవలు ఎనలేనివి. దేశ భద్రత కోసం వారు ప్రాణాలను సైతం లెక్క చేయరు. నౌకాదళం బలోపేతానికి నేడు మరో ముందడుగు పడింది. తొలిసారిగా.. రెండు యుద్ధ నౌకలు, జలాంతర్గామిని ఒకేసారి మనం ప్రారంభించుకున్నాం. ఇవన్నీ భారత్‌లో తయారైనవే. వీటితో నౌకాదళానికి నూతన బలం, దార్శనికత అందుతుంది' అని వివరించారు.

మిగతాద్ది 2 లో

## బిఆర్ఎస్ కాదు..
# బి ఆర్ఎస్ఎస్



## గులాబీ పార్టీపై రేవంత్ వ్యాఖ్యలు

**కబురు,న్యూఢిల్లీ, జనవరి 15:**
బీఆర్ఎస్ కాదని, అది బీఆర్ఎస్ఎస్ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఏఐసీసీ ప్రధాన కార్యాలయం ఇందిరాభవన్ ప్రారంభోత్సవానంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. జాతీయ స్థాయిలో బీజేపీ కాంగ్రెస్‌పై ఆరోపణలు చేస్తే.. తెలంగాణలో బీఆర్ఎస్ అదే ఫాలో అవుతోందని విమర్శించారు. ఆ పార్టీ తమకు నేర్పించాల్సిన అవసరం లేదన్నారు. తమ ప్రభుత్వం చట్ట ప్రకారం ముందుకెళుతోందని చెప్పారు. తెలంగాణలో ఎక్కడ శాంతిభద్రతల సమస్య ఎదురైనా అక్కడ పోలీసులు ఉంటారని చెప్పారు. తమకు పక్షపాత ధోరణి లేదని కుండబద్దలు కొట్టారు. బీఆర్ఎస్ హయాంలో కాంగ్రెస్ పార్టీ ఆఫీసులపైనా దాడులు జరిగాయని అన్నారు. బీజేపీ జూటా మాటలు చెప్పే పార్టీ అని విమర్శించారు. బీజేపీ నేతల వ్యాఖ్యలపై ఫోకస్ పెట్టాల్సిన అవసరం లేదన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశ స్వాతంత్ర్య విషయంలో మోహన్ భగవత్ వెంట ఉంటారా..? లేక దేశం కోసం ప్రాణాలు అర్పించిన స్వాతంత్ర్య సమర యోధుల పక్షాన నిలుస్తారా..? అన్నది తేల్చాలని సీఎం డిమాండ్ చేశారు. 140 ఏండ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు సొంత భవనం కల సాకారమైందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఏ స్వార్థం లేకుండా దళితులు, గిరిజనులు, మైనార్టీల సంక్షేమం కోసం కాంగ్రెస్ పనిచేస్తోందని అన్నారు. నిన్న గాక మొన్న వచ్చిన ప్రాంతీయ పార్టీలతో పాటు బీజేపీ సైతం సొంత కార్యాలయ భవనాలను సమకూర్చుకున్నాయని చెప్పారు. ప్రాంతీయ పార్టీల ఆర్థిక స్థితిగతులు ఏవిధంగా ఉన్నాయో చూడాలని అన్నారు. దేశ భవిష్యత్తు కోసం ప్రణాళికా రచన ఈ ఆఫీసు నుంచే జరగబోతోందని చెప్పారు.

# కెటిఆర్‌కు సుప్రీంలో చుక్కెదురు



- క్వాష్ పిటిషన్‌ను కొట్టేసిన ధర్మాసనం
- మరోమారు నోటీసులు ఇవ్వనున్న ఎసిబి

**కబురు,న్యూఢిల్లీ, జనవరి 15:**
మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. ఫార్ములా-ఈ కారు రేసుకు సంబంధించిన కేసులో ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఈ విషయంలో తాము జోక్యం చేసుకోలేమని తేల్చిచెప్పింది.
ఏసీబీ నమోదు చేసిన కేసును క్వాష్ చేయాలని తెలంగాణ హైకోర్టులో కేటీఆర్ ఇటీవల పిటిషన్ దాఖలు చేశారు. ఇందుకు ఉన్నత న్యాయస్థానం నిరాకరించింది. దీంతో ఈ నెల 8న ఆయన సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. హైకోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ పిటిషన్ దాఖలు చేశారు. కేటీఆర్ పిటిషన్‌పై జస్టిస్ బేలా ఎం.త్రివేది, జస్టిస్ ప్రసన్న వ్లంగ÷ ధర్మాసనం విచారణ జరిపింది. దీంతో ఆయనకు ఇక ఎసిబి విచారణ తప్పదు. అలాగే అరెస్ట్ చేయడం కూడా ఖాయమని అంటున్నారు.

మిగతాది 2లో



## న్యూఢిల్లీ స్థానానికి నామినేషన్ దాఖలు చేసిన కేజ్రీవాల్

**కబురు,న్యూఢిల్లీ, జనవరి 15:**
వచ్చే నెల 5వ తేదీన ఢిల్లీ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఎన్నికలకు సంబంధించి ఈ నెల 10న నోటిఫికేషన్ విడుదల కాగా.. 17వ తేదీ వరకు నామినేషన్‌లకు అవకాశం కల్పించారు. ఇక గడువు సమీపిస్తుండటంతో రాజధానిలో నామినేషన్‌లు జోరందుకున్నాయి. ఇప్పటికే కల్కాజీ అసెంబ్లీ నియోజకవర్గానికి ఢిల్లీ సీఎం అతిశీ నామినేషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. తాజాగా మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ నామినేషన్ దాఖలు చేశారు. కేజ్రీవాల్ న్యూ ఢిల్లీ స్థానం నుంచి పోటీ చేస్తున్న విషయం తెలిసిందే.

2 లో

## భారత్‌కు క్షమాపణలు చెప్పిన మెటా సంస్థ

**కబురు,న్యూఢిల్లీ, జనవరి 15:**




మిగతాది 2లో




## భారాస ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డికి నోటీసులు జారీ చేసిన పోలీసులు

**కబురు,హైదరాబాద్ జనవరి 15:**
భారాస ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డికి మాసబ్ ట్యాంక్ పోలీసులు నోటీసులు జారీ చేశారు. గురువారం విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. కరీంనగర్ కోర్టుకు హాజరుకావాల్సి ఉందని, విచారణకు ఈనెల 17న హాజరవుతానని కౌశిక్‌రెడ్డి తెలిపారు. బంజారాహిల్స్ ఇన్‌స్పెక్టర్ విధులు అడ్డుకోవడం, బెదిరింపుల వ్యవహారంలో ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్ ఫిర్యాదు మేరకు గతంలో కౌశిక్‌రెడ్డిపై కేసు నమోదైంది. ఈ కేసుకు సంబంధించి మాసబ్‌ట్యాంక్ ఇన్‌స్పెక్టర్ పరశురామ్‌ను దర్యాప్తు అధికారిగా డీసీపీ విజయ్‌కుమార్ నియమించారు.



## హైదరాబాద్ సిటీలో తుపాకుల కలకలం..
## 2 గన్స్, తపంచ, 10 బుల్లెట్స్ సీజ్

**కబురు,హైదరాబాద్ జనవరి 15:**

02

## తెలంగాణ హైకోర్టు సీజేగా జస్టిస్ సుజయ్‌పాల్

**కబురు,హైదరాబాద్ జనవరి 15:**
తెలంగాణ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సుజయ్‌పాల్‌ను రాష్ట్రపతి నియమించారు. హైకోర్టు సీనియర్ న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ సుజయ్‌పాల్‌కు సీజేగా బాధ్యతలు అప్పగిస్తూ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే బాంబే హైకోర్టు సీజేగా బదిలీ అయ్యారు.



మిగతాది 2లో

తెలుగు దినపత్రిక RNI APTEL/1999/00110
కబురు
KABURU TELUGU DAILY

## సంపాదకీయం

# చైనా దాగుడుమూతలు!



సాధారణంగా దౌత్య సంబంధాల్లో అనూహ్యతకు తావుండదు. అవతలి దేశం మనతో చెలిమి కోరుకుంటున్నదో లేదో... అది మనవైపో, వేరేవాళ్లవైపో ఊహించటం పెద్ద కష్టం కాదు. కానీ చైనా మటుకు ఇందుకు విరుద్ధం. 'నేనేంటో చెప్పుకోండి చూద్దాం' అన్నట్టు వ్యవహరిస్తుంటుంది. నోటితో నవ్వి నొసటితో వెక్కిరిస్తున్న చందాన ప్రవర్తిస్తుంటుంది. రష్యాలో మూడు నెలల క్రితం బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం జరిగినప్పుడు ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు షి జిన్‌పింగ్‌లు కలుసుకున్నారు. అంతకు రెండు రోజుల ముందు వాస్తవాధీన రేఖ ప్రాంతాలైన డెస్పాంగ్, దెమ్ చోక్‌లలో ఇరు దేశాల సైన్యాల గస్తీపై అవగాహన కుదిరింది. ఆ ప్రాంతంలో ఇకపై సైనిక విన్యాసాలకు చోటీయరాదనీ, ఉద్రిక్తతలను ఉపశమింపజేయాలనీ దాని సారాంశం. అంతేగాదు... రెండు దేశాలూ దీనిపై వేర్వేరు ప్రకటనలు విడుదల చేశాయి. చాన్నాళ్లుగా నిలిచిపోయిన ఇరుదేశాల ప్రత్యేక ప్రతినిధుల సమావేశం గత నెలలో జరిగింది కూడా.తీరా తాజాగా తూర్పు లద్దాఖ్ ప్రాంతంలో చైనా సైన్యం అధునాతన సాంకేతికతలతో, అన్నిరకాల నేలల్లోనూ పనికొచ్చే వాహనాలతో, డ్రోన్‌లతో, మానవరహిత విమానాలతో విన్యాసాలు నిర్వహించినట్టు బయటపడింది. తన సైనిక సామర్థ్యాన్ని, కొండప్రాంతాల్లో యుద్ధ సంసిద్ధతలను అంచనా వేసుకోవటానికి షిన్ జియాంగ్ మిలిటరీ కమాండ్ రెజిమెంట్ ఈ విన్యాసాలు నిర్వహించిందంటున్నారు.అంతక్రితం మాటెలావున్నా 2020 ఏప్రిల్‌లో గాల్వాన్ లోయలో మన సైన్యంతో గిల్లికజ్జాలకు దిగటం ద్వారా చైనా తన కవ్వింపు చర్యల జోరు పెంచింది. అప్పుడు జరిగిన ఘర్షణల్లో మన జవాన్లు 21 మంది చనిపోగా, చైనా కూడా గణనీయమైన నష్టాలు చవిచూసింది. ఆ ఘర్షణల్లోనే బిహార్ రెజిమెంట్‌లో 17వ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ అయిన తెలంగాణకు చెందిన బి.సంతోష్‌బాబు వీర మరణం పొందారు. అనంతర కాలంలో ఇరు దేశాల మధ్యా సైనిక అధికారుల స్థాయి చర్చలు జరిగాయి. కొన్ని అంశాల్లో ఒప్పందాలు కుదిరాయి.ఆ ఏడాది ఆగస్టులో రెండు దేశాల విదేశాంగమంత్రులూ భేటీ అయ్యారు. అందులో భారత్%-%చైనాల మధ్య పంచసూత్ర పథకం కుదిరింది. ఇకపై సామరస్యంగా మెలగాలన్నది ఆ పథకం సారాంశం. దానికి కొనసాగింపుగా రక్షణ మంత్రులు కూడా సమావేశమయ్యారు. ఆ తర్వాత వివాదాస్పద ప్రాంతాల్లో సైనికుల ఉపసంహరణ కూడా మొదలైంది. కానీ సమస్య ఎక్కడిదక్కడే ఉంది. డెస్పాంగ్, దెమ్‌చోక్ ప్రాంతాల విషయం మొదటి నుంచీ జటిలమే. అందువల్లే ప్రస్తుతానికి ఇరు దేశాల సైన్యాలూ ఆ ప్రాంతాల్లో గస్తీ నిర్వహించాలని, ఉద్రిక్తతలు ముదిరే విధంగా ఎవరూ సైన్యాలను మోహరించ రాదని మూడు నెలలక్రితం నిర్ణయించారు. కానీ చైనాకు ఏమైందో కానీ దాన్ని బేఖాతరు చేస్తూ తాజాగా విన్యాసాలు మొదలుపెట్టింది. వారంరోజుల క్రితం షిన్‌జియాంగ్‌లోని వీగర్ స్వయంపాలిత ప్రాంతంలో ఉన్న హొటాన్ నగరానికి సమీపంలో చైనా కొత్తగా రెండు కౌంటీలను ఏర్పాటు చేసిందన్న కథనాలు వెలువడటం గమనించదగ్గది. ఈ రెండూ కేంద్రపాలిత ప్రాంతమైన లద్దాఖ్‌లోని ఆక్సాయ్‌చిన్‌కు సమీపంలో ఉన్నాయి. దానిలోని కొంత భూభాగం ఈ రెండు కౌంటీల్లోనూ ఉన్నదంటున్నారు. ఉద్రిక్తతలు రెచ్చగొట్టడానికి ఇది చాలదా? ఇక బ్రహ్మపుత్ర నదిపై ఒక మెగా డ్యామ్‌ను నిర్మించటానికి చైనా సన్నాహాలు చేస్తున్నదన్న వార్త కూడా ఇటీవలి పరిణామమే. ఎగువ ప్రాంతాల్లో ఆనకట్టలు కట్టినప్పుడు దిగువ ప్రాంతాలకు సాగునీరు, తాగునీరు అందక ఇబ్బందులు తలెత్తు తాయి. భారీవర్షాల సమయంలో దిగువకు నీరు వదలటం వల్ల ఆ ప్రాంతాలు మునుగుతాయి.అందువల్లే దేశాలమధ్య ప్రవహించే నదులపై నిర్మాణాలకు పూనుకున్నప్పుడు పరస్పరం చర్చించుకుంటాయి. అందరికీ ప్రయోజనం కలిగేలా ఒప్పందాలు కుదుర్చుకుంటాయి. కానీ మెగా డ్యామ్ నిర్మాణాన్ని చైనా ఏకపక్షంగా ప్రకటించింది. దీనిపై మన దేశం తీవ్ర అభ్యంతరం తెలిపింది. ఇక అరుణాచల్‌ప్రదేశ్‌కు మన నాయకులు వెళ్లినప్పుడల్లా చైనాకు ఆగ్రహావేశాలొస్తాయి. అక్కడి ఊళ్లకు సొంత పేర్లు పెట్టుకుని మనల్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేయటం చైనాకు చాన్నాళ్లుగా దురలవాటు. అందుకే చైనా వ్యవహారశైలి తెలిసినవారెవరూ దాని మాటలు విశ్వసించరు. చెప్పే మాటలకు భిన్నమైన ఆచరణ ప్రదర్శించటం చైనాకు అలవాటైన విద్య. ఇరుగు పొరుగు దేశాలన్నాక సమస్యలు సహజంగా వస్తాయి. వాటిని చర్చించుకోవటం, పరస్పర అంగీకారంతో సామరస్యపూర్వక పరిష్కారాన్ని సాధించటం వివేకవంతమైన చర్య. సమస్యలను దశాబ్దాల తరబడి అలాగే వదిలేస్తే అవి జటిలంగా మారి చివరకు శత్రుత్వానికి దారితీస్తాయి. మనతో ఉన్న వివాదాల విషయంలో చైనా మొదటినుంచీ దాగుడుమూతలు ఆడుతోంది. వివాదాలను పక్కనబెట్టి వ్యాపార వాణిజ్యాలను విస్తరించుకుంటే ఇరు దేశాలూ అభివృద్ధి చెందుతాయని ఊరించి 70వ దశకం చివరిలో మనకు మైత్రీ హస్తం అందించింది మొదలు చైనా తీరుతెన్నులు ఎన్నడూ సక్రమంగా లేవు. సరిహద్దు పరిణామాలపై మన దేశం అప్రమత్తంగానే ఉన్నదని ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేదీ సోమవారం చేసిన ప్రకటన సూచిస్తోంది. వివాదాస్పద ప్రాంతాల్లో ప్రస్తుతానికి ప్రతిష్టంభన ఉన్నదని ఆయనంటున్నారు. బ్రహ్మపుత్ర నదిపై ఆనకట్ట నిర్మాణం విషయంలోనైనా, లద్దాఖ్ ప్రాంతంలో చైనా సైన్యం కదలికల విషయంలోనైనా మన దేశం దృఢంగా వ్యవహరించాలి. దేశ రక్షణకు అది తప్పనిసరి. కరచాలనం చేస్తూనే కత్తులు దూయటం ఏమైనా కావొచ్చుగానీ దౌత్య కళ కాదని చైనాకు తెలియచెప్పటం అవసరం.

# కెటిఆర్‌కు సుప్రీంలో చుక్కెదురు

మొదటిపేజీ తరువాయి
రాజకీయ కారణాలతోనే కేసు నమోదు చేశారని.. ప్రస్తుతం కేటీఆర్ విపక్షంలో ఉన్నారని ఆయన తరపు న్యాయవాది సుందరం సుప్రీం కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ప్రతిపక్ష నేతగా ఉండటంతోనే కేసులు పెడుతున్నారని వాదించారు. అయితే.. ప్రతిపక్ష నేతగా ఉంటే కేసులు ఎదుర్కోవాలి కదా..? అని జస్టిస్ బేలా ఎం త్రివేది ప్రశ్నించారు. హైకోర్టు తీర్పులో తాము జోక్యం చేసుకోలేమంటూ పిటిషన్‌ను డిస్మిస్ చేశారు. పిటిషన్ వెనక్కి తీసుకుని.. మళ్లీ హైకోర్టును ఆశ్రయించేందుకు అవకాశం ఇవ్వాలని కేటీఆర్ తరఫు న్యాయవాది కోరారు. పిటిషన్ విత్ డ్రా చేసుకునే అవకాశం కల్పించిన ధర్మాసనం.. మళ్లీ హైకోర్టుకు వెళ్లే స్వేచ్ఛ ఇవ్వలేమని స్పష్టం చేసింది. దీంతో పిటిషన్‌ను ఉపసంహరించుకుంటామని కేటీఆర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. విచారణలో భాగంగా కేటీఆర్ తరపున న్యాయవాది సిదార్థ వాదనలు వినిపించారు. ఈ ఫార్ములా కారు రేసు కేసులో హెచ్ఎండీఏను, ఇతరులను పేర్కొనలేదని కేవలం ఇద్దరు అధికారులను, కేటీఆర్‌ను మాత్రమే నిందితులుగా చేర్చారని కోర్టు ముందు ప్రస్తావించారు. ఇది పూర్తిగా రాజకీయ కక్షసాధింపు కేసు అని.. కేటీఆర్ ఒక్క రూపాయి తీసుకున్నారని ఎవరూ చెప్పడం లేదని న్యాయవాది తెలిపారు. ఇలాంటప్పుడు అవినీతి నిరోధక చట్టంలోని 13(1)ఏ ఎలా వర్తిస్తుందని.. ఇందులో పీసీ యాక్ట్ 13(1ఎ) వర్తించనే వర్తించదని కేటీఆర్ తరపు న్యాయవాది వాదించారు. వెంటనే జోక్యం చేసుకున్న జస్టిస్ బేలా త్రివేది.. హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై ఎలాంటి జోక్యం చేసుకోబోమని స్పష్టం చేశారు. దీంతో ఈ కేసుకు సంబంధించి సుప్రీం కోర్టులో కాస్త ఊరట లభిస్తుందని భావించిన కేటీఆర్‌కు ఎదురుదెబ్బే తగిలింది. సుప్రీం నిర్ణయంతో ఈ కేసులో ఏసీబీకి మరింత దూకుడు పెంచే అవకాశం ఉంది. అయితే కేటీఆర్ కంటే ముందే రాష్ట్ర ప్రభుత్వం కూడా సుప్రీంలో కేవియట్ పిటిషన్‌ను దాఖలు చేసింది. ఒకవేళ కేటీఆర్ సుప్రీం కోర్టును ఆశ్రయిస్తే.. విచారణ సందర్భంగా ముందు తమ వాదనలు వినాలని తెలంగాణ ప్రభుత్వం కేవియట్ పిటిషన్‌ను ముందస్తుగానే దాఖలు చేసింది. హైకోర్టులో క్వాష్ పిటిషన్ నిరాకరణకు గురైనప్పటికీ.. సుప్రీం స్టే విధిస్తుందని కేటీఆర్ భావించినట్లు తెలుస్తోంది. కానీ హైకోర్టు ఇచ్చిన ఆర్డర్‌లో తాము జోక్యం చేసుకునేది లేదని సుప్రీం ధర్మాసనం తేల్చి చెప్పడంతో ఏసీబీ మరోసారి నోటీసులు ఇస్తే ఆ విచారణకు కేటీఆర్ ఖచ్చితంగా హాజరుకావాల్సి ఉంటుంది. గతంలో ఈ కేసుకు సంబంధించి కేటీఆర్‌ను దాదాపు ఎనిమిది గంటల పాటు ఏసీబీ విచారించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో సుప్రీం కోర్టులో కేటీఆర్ క్వాష్ పిటిషన్ డిస్మిస్ అయిన నేపథ్యంలో.. మాజీ మంత్రి అరెస్ట్ తప్పదనే వార్తలు వినిపిస్తున్నాయి. కాగా.. ఈ కేసుకు సంబంధించి ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌తో పాటు, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్‌ను ఈడీ, ఏసీబీ అధికారులు విచారించిన విషయం తెలిసిందే. వీరి నుంచి పలు కీలక సమాచారాన్ని ఏసీబీ, ఈడీ అధికారులు రాబట్టినట్లు తెలుస్తోంది. ఇదిలావుంటే ఫార్ములా ఈ కేసులో కేటీఆర్‌కు మరోసారి నోటీసులు ఇచ్చేందుకు ఏసీబీ సిద్ధమైంది. ఆయనతోపాటు అర్వింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డిలకు మరో సారి నోటీసులు ఇచ్చే యోచనలో ఉంది. సుప్రీంకోర్టులో కేటీఆర్ క్వాష్ పిటిషన్ డిస్మిస్ కావడంతో నోటీసులపై ఏసీబీ ముందుకెళ్లే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ ముగ్గురిని ఏసీబీ విచారించిన విషయం తెలిసిందే.

## భారత్‌కు క్షమాపణలు చెప్పిన మెటా సంస్థ

మొదటిపేజీ తరువాయి
భారతీయ ఎన్నికలపై కామెంట్ చేసిన ఫేస్‌బుక్ సీఈవో మార్క్ జుకర్‌బర్గ్ తరపున మెటా సంస్థ క్షమాపణలు చెప్పింది. కోవిడ్19 సమయంలో సరైన రీతిలో చర్యలు తీసుకోని ప్రభుత్వాలు కూలినట్లు జుకర్‌బర్గ్ ఇటీవల కామెంట్ చేశారు. అయితే ఆ దేశాల్లో భారత్ కూడా ఉన్నట్లు జుకర్‌బర్గ్ పేర్కొన్నారు. ఆ వ్యాఖ్యల పట్ల మెటా సంస్థ ఇవాళ సారీ చెప్పింది. మెటా ఇండియా పబ్లిక్ పాలసీ వైస్ ప్రెసిడెంట్ శివనాథ్ తుక్రల్ తన ఎక్స్ అకౌంట్‌లో జుకర్‌బర్గ్ తరపున క్షమాపణలు చెప్పారు. కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ఆ సారీ స్టేట్మెంట్‌ను ట్యాగ్ చేశారాయన. కోవిడ్ తర్వాత అనేక దేశాల్లో జరిగిన ఎన్నికల్లో అధికార పార్టీలు ఓటమి చవిచూశాయన్న విషయం అనేక దేశాల్లో నిజమైందని, కానీ ఇండియా విషయంలో అది నిజం కాలేదన్నారు. ఆ తప్పు పట్ల తాము క్షమాపణలు చెబుతున్నట్లు వెల్లడించారు. మెటా సంస్థకు ఇండియా చాలా కీలకమైన దేశమని పేర్కొన్నారు. మరో వైపు మెటా సంస్థకు సమ్మన్లు జారీ చేయనున్నట్లు ఐటీ, కమ్యూనికేషన్స్ పార్లమెంటరీ కమిటీ చైర్మన్ నిశికాంత్ దూబే తెలిపారు. కోవిడ్ తర్వాత సుమారు 20 దేశాల్లో ఆయా పార్టీలు అధికారాన్ని కోల్పోయాయి. కానీ ఇండియాలో మాత్రం అలా జరగలేదు.

## న్యూఢిల్లీ స్థానానికి నామినేషన్ దాఖలు చేసిన కేజ్రీవాల్

మొదటిపేజీ తరువాయి
ఇందులో భాగంగా ఇవాళ నామినేషన్ దాఖలు చేశారు. ఇవాళ ఉదయం తన కుటుంబ సభ్యులతో కలిసి కన్నాట్ ప్రాంతంలోని హనుమాన్ ఆలయాన్ని సందర్శించారు. అక్కడ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రిటర్నింగ్ ఆఫీస్‌కు ర్యాలీగా వెళ్లి.. అక్కడ నామినేషన్ దాఖలు చేశారు. రిటర్నింగ్ ఆఫీసర్‌కు నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని ప్రజలను కోరారు. కాగా ఢిల్లీలోని మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు ఫిబ్రవరి 5న పోలింగ్ జరగనుంది. ఫిబ్రవరి 8న ఓట్లను లెక్కించి ఫలితాలు వెల్లడించనున్నారు.

## తెలంగాణ హైకోర్టు సీజేగా జస్టిస్ సుజయ్‌పాల్

మొదటిపేజీ తరువాయి
1964 జూన్ 21న జన్మించిన జస్టిస్ సుజయ్‌పాల్ బీకాం, ఎంఏ, ఎల్ఎల్‌బీ పూర్తిచేసి 1990లో మధ్యప్రదేశ్ బార్ కౌన్సిల్‌లో పేరు నమోదు చేసుకున్నారు. పలు బ్యాంకులు, మానవ హక్కుల కమిషన్, బోర్డులకు సేవలు అందించిన ఆయన 2011 మే 27న మధ్యప్రదేశ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా... 2014 ఏప్రిల్ 14న శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసుతో 2024 మార్చి 21న తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిగా బదిలీ అయ్యారు. తాజాగా ఆయన హైకోర్టు సీజేగా నియమితులయ్యారు.

## నౌకాదళం మరింత బలోపేతం

మొదటిపేజీ తరువాయి
'సముద్ర తీర రక్షణకు మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. గత పదేళ్లలో 33 యుద్ధ నౌకలు, ఏడు జలాంతర్గాములు నేవీలో చేరాయి. రక్షణరంగ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నాం. దేశ రక్షణ ఉత్పత్తుల విలువ రూ.1.25 లక్షల కోట్లు దాటింది. మన రక్షణ పరికరాలను 100కు పైగా దేశాలకు ఎగుమతి చేస్తున్నాం. మాదక ద్రవ్యాలు, ఆయుధాలు, ఉగ్రవాదం నుంచి సముద్రతీరాలను రక్షించడంలో మనం ప్రపంచ భాగస్వామిగా మారాలి' అని ప్రధాని పిలుపునిచ్చారు.ఐఎన్ఎస్ సూరత్.. పీ15బీ గైడెడ్ మిసైల్ డిస్ట్రాయర్ ప్రాజెక్ట్ కింద అభివృద్ధి చేస్తున్న నాలుగో యుద్ధనౌక. ప్రపంచంలోనే భారీ, అత్యాధునిక డిస్ట్రాయర్ యుద్ధ నౌకల్లో ఇదొకటి. ఇందులో స్వదేశీ వాటా 75 శాతం. ఈ యుద్ధ నౌకలో అధునాతన ఆయుధ-సెన్సర్ వ్యవస్థలు ఉన్నాయి. నెట్‌వర్క్ సెంట్రిక్ సామర్థ్యం దీని సొంతం.ఐఎన్ఎస్ నీలగిరి.. పీ17ఏ స్టెల్త్ ఫ్రిగేట్ ప్రాజెక్టులో తొలి యుద్ధనౌక. శత్రువును ఏమార్చే స్టెల్త్ పరిజ్ఞానంతో దీన్ని తయారుచేశారు. ఐఎన్ఎస్ వాఘ్‌షీర్.. పీ75 కింద రూపొందిస్తున్న ఆరో, చివరి జలాంతర్గామి. ఫ్రాన్స్‌కు చెందిన నేవల్ గ్రూప్ సహకారంతో దీన్ని అభివృద్ధి చేశారు.

## హైదరాబాద్ సిటీలో తుపాకుల కలకలం.. 2 గన్స్, తపంచ, 10 బుల్లెట్స్ సీజ్

మొదటిపేజీ తరువాయి
రాచకొండ కమిషనరేట్ పరిధిలో తుపాకుల అమ్మకం కలకలం రేపాయి. గన్స్ విక్రయిస్తోన్న ముఠాను పోలీసులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఈ కేసు వివరాలను రాచకొండ సీపీ సుధీర్ బాబు మీడియాకు వెల్లడించారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో గన్స్ విక్రయిస్తున్న ముఠాను ఎస్ఓటీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. అనుమానస్పదంగా తిరుగుతుండటంతో అదుపులోకి తీసుకుని విచారించగా విషయం వెలుగు చూసిందని పేర్కొన్నారు.
నిందితుల నుంచి రెండు తుపాకులతో పాటు ఒక తపంచ, 10 బుల్లెట్లు, ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నామన్నారు. గన్స్ అమ్ముతోన్న ముఠాను బీహార్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్?కు చెందిన వారిగా గుర్తించామని చెప్పారు. ఈ ముఠాలోని కీలక సూత్రధారి కోసం గాలిస్తున్నామని తెలిపారు. గన్స్ కోసం హైదరాబాద్?లో ఎవరైనా ఈ ముఠాని సంప్రదించారా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. గతంలో ఎవరికైనా గన్స్ విక్రయించారాఅని ఆరా తీస్తున్నామని తెలిపారు.ఈ కేసులో ప్రధాన నిందితుడు సంపత్ యాదవ్ పరారీలో ఉండగా అతడి కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయని వెల్లడించారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో తుపాకుల అమ్మకం సంచలనంగా మారింది. ఈ ఘటనను సీరియస్ గా తీసుకున్న పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. గన్స్ కోసం ముఠాకు ఆర్డర్ ఇచ్చింది ఎవరనే దానిపై లోతుగా దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ౦

## చంద్రబాబుకు సుప్రీం కోర్టులో భారీ ఊరట

**- గత ప్రభుత్వ..బెయిల్ రద్దు పిటిషన్ కొట్టివేత**

**న్యూఢిల్లీ,జనవరి15**
ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు సుప్రీం కోర్టులో భారీ ఊరట లభించింది. స్కిల్ కేసులో బెయిల్ రద్దు చేయాలని గత ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ బేలా త్రివేది నేతృత్వంలోని ధర్మాసనం కొట్టివేసింది. ఈ కేసులో ఇప్పటికే చార్జిషీట్ ÷ల్ చేశారని రాష్ట్ర ప్రభుత్వం తరపు న్యాయవాది ముకుల్ రోహత్గి తెలిపారు. చార్జిషీట్ దాఖలు చేసినందున బెయిల్ రద్దు పిటిషన్‌లో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని జస్టిస్ బేలా త్రివేది వెల్లడించారు. 2023 నవంబర్‌లో చంద్రబాబుకు ఏపీ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. అయితే బెయిల్‌ను రద్దు చేయాలంటూ అప్పటి రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంలో పిటిషన్ వేసింది. రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన బెయిల్ రద్దు పిటిషన్‌ను డిస్మిస్ చేస్తూ ఈరోజు ధర్మాసనం ఉత్తర్వులు ఇచ్చింది. అవసరం అయిన సందర్భంలో విచారణకు సహకరించాలని చంద్రబాబుకు సుప్రీం కోర్టు సూచించింది. అయితే ఈ కేసులో ఏపీ హైకోర్టు ఇచ్చిన బెయిల్‌ను రద్దు చేయాలని జర్నలిస్టు ఇంప్లీడ్ పిటిషన్ వేయగా.. దాన్ని కొట్టివేస్తూ జర్నలిస్టుపై సుప్రీం ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. 'అసలు ఈ కేసుకు మీకు సంబంధం ఏంటి... మీరెందుకు ఇందులో జోక్యం చేసుకున్నారు' అంటూ జర్నలిస్టును కోర్టు మందలించింది. స్కిల్ కేసులో చంద్రబాబుకు ఏపీ హైకోర్టు ఇచ్చిన బెయిల్‌ను సుప్రీం కోర్టు సమర్థించింది. ఆ బెయిల్‌ను రద్దు చేసేందుకు సుప్రీం ధర్మాసనం నిరాకరించింది. కాగా.. ఏపీ స్కిల్ కేసుకు సంబంధించి గత ప్రభుత్వం మాజీ సీఎం హోదాలో ఉన్న చంద్రబాబుపై అక్రమ కేసు బనాయించి జైలుకు కూడా పంపించిన విషయం తెలిసిందే. ఆనాటి నుంచి కేసు విచారణ కొనసాగుతోంది. ఈ కేసుకు సంబంధించి గతంలో చంద్రబాబుకు ఏపీ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. అయితే హైకోర్టు ఇచ్చిన బెయిల్‌ను రద్దు చేయాలంటూ గత వైసీపీ ప్రభుత్వం సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై సుప్రీంలో వాదనలు జరుగాయి. స్కిల్ కేసులో ఒక్క రూపాయి కూడా అవినీతి జరిగిందని అప్పటి సర్కార్ పేర్కొనలేదు. కావాలని కుట్ర పూరితంగా రాజకీయ కక్షలో భాగంగా చంద్రబాబుపై అవినీతి కేసును మోపింది. అక్రమ కేసును పెట్టి మరీ చంద్రబాబును జైలుకు తరలించారు. ఇదే పిటిషన్‌ను విచారణ జరిపిన ఏపీ హైకోర్టు.. నాడు ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబుకు బెయిల్ మంజూరు చేసింది. దీన్ని సవాల్ చేస్తూ సుప్రీంలో గత వైసీపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను తాజాగా సుప్రీం కోర్టు కొట్టివేసింది.

## హామీలు మరచిన ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి

### నియోజకవర్గంలో విమర్శల జోరు

**నిజామాబాద్,జనవరి15**
ఆర్మూర్ బీజేపీ పార్టీ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డికి తన నియోజకవర్గం ప్రజల నుంచి తీవ్ర వ్యతికత ఎదురవుతోంది. ఇందులోభాగంగా అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలు మరచి పోయారని ఎమ్మెల్యే తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఆర్మూర్ కి రావద్దంటూ రాకేష్ రెడ్డికి వ్యతిరేకంగా ఆర్మూర్, నందిపేట మండల కేంద్రాల్లో పోస్టర్లు అంటించి నిరసన తెలియజేస్తున్నారు.

## రైతు భరోసా లబ్ధిదారుల వివరాల సర్వేను పక్కాగా చేపట్టాలి... సబ్ కలెక్టర్ కిరణ్మయి




**కబురు న్యూస్ బాన్సువాడ, జనవరి 15**

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందించే రైతు భరోసా పథకానికి అర్హులైన రైతుల వివరాలను పక్కాగా నమోదు చేయాలని సబ్ కలెక్టర్ కిరణ్మయి అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో డివిజన్లోని తహసిల్దారులు, రెవెన్యూ ఉద్యోగులు, సర్వేయర్లతో రైతు భరోసా పథకంపై చేపట్టే సర్వేపై సబ్ కలెక్టర్ కిరణ్మయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయాన్ని సాగు చేసే రైతుల వివరాలను మాత్రమే నమోదు చేయాలని, వ్యవసాయేతర భూములు, వెంచర్లు, గుట్టలు సాగు చేయని భూములకు రైతు భరోసా పథకం వర్తించదని, ఉద్యోగులు సర్వేను పక్కగా చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్లోని తహసిల్దారులు, రెవెన్యూ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## కుద్వాన్ పూర్ ఎల్లమ్మ ఆలయంలోని దుకాణానికి వేలంపాట



**కబురు న్యూస్, నందిపేట, జనవరి 15 :**



నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండలంలోని కుద్వాన్ పూర్ గ్రామ శివారులో గల ఎల్లమ్మ ఆలయానికి సందర్శించే భక్తుల సౌకర్యార్థం పూజా సామాగ్రి మరియు ఇతర సామాగ్రి విక్రయించడానికి దేవస్థానం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల18 శనివారం రోజున వేలంపాట నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి శ్రీరామ్ రవీందర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,వేలం పాటలో టెండర్ దక్కించుకున్న వారు 22-02-2025సంవత్సరము నుండి 21-02-2026 వ్యాపారం చేసుకోవచ్చని, బహిరంగ వేలంలో పాల్గొనదలచిన వారు వేలం నిర్వహించు తారీఖు 18.01.2025 రోజున ఉదయం 11:30 గంటలకు సమయానికి అరగంట ముందుగా,3000 రూపాయలు చెల్లించి బహిరంగ వేలంలో పాల్గొనాలని ఆలయ కార్య నిర్వహణ అధికారి ఒక ప్రకటనలో తెలియజేశారు.

## ఘనంగా సాయిబాబా ఆలయ వార్షికోత్సవ వేడుకలు...

**కబురు న్యూస్,బోధన్ జనవరి 15..**




బోధన్ పట్టణంలోని సాయిబాబా ఆలయ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సాయిబాబా ఆలయ 25వ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం వేకువ జాము నుండి భక్తులు ఆలయానికి విచ్చేసి అర్చకులు మనోజ్ వేద మంత్రోచ్చారణాల నడుమ అర్చనలు, అభిషేకాలతో ప్రత్యేక పూజలు చేపట్టారు. సాయంత్రం బాబా చిత్ర పటానితో పట్టణంలోని పలు వీధుల గూండా ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున విచ్చేసిన భక్తుల సౌకర్యార్థం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ అశోక్ రావు కులకర్ణి, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గంగాధర్ రావు పట్వారీ, మురళి, సాయిలు, వినోద్ పట్వారీ, రామరాజు, సింధి విజయ్ భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## బైక్ చోరిలకు పాల్పడుతున్న నేరస్తుడు అరెస్ట్

- తొమ్మిది ద్విచక్ర వాహనాలు రికవరి...

**కబురు న్యూస్,నిజామాబాద్ క్రైమ్,జనవరి 15 :**



దొంగతనాలకు పాల్పడుతున్న ఓ వ్యక్తిని అరెస్టు చేసి 9 బైక్ లను రికవరి చేసినట్టు ఎస్ హెచ్ఓ రఘుపతి తెలిపారు. నగరంలోని శాంతినగర్ కు చెందిన ప్లంబర్ పని చేసే అదిల్ గతంలో బైక్ దొంగతనాలకు పాల్పడగా పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపారు. జైలు నుంచి విడుదల తరువాత హైదరాబాద్, నవీపేట్, బోధన్, నిజామాబాదు లల్లో 9 మోటార్ సైకిల్స్ దొంగతనాలు చేసినట్టు టౌన్ పోలీస్ లు అదుపులోకి తీసుకొని విచారించగ వెలుగు చూసింది. అదిల్ చేసిన దొంగతనాలు ఒప్పుకొని, తాను దొంగతనం చేసిన మోటార్ సైకిల్స్ ని చూపించగా 9 బైక్ లను రికవరీ చేసి అతడిని కోర్ట్ లో ప్రవేశపెట్టడం జరిగిందని ఎస్ హెచ్ వో తెలిపారు.

# పసుపు బోర్డును ప్రారంభించిన కేంద్ర మంత్రి పియూష్ గోయల్

- పర్చువల్ గా కేంద్రమంత్రితో కలిసి ప్రారంభించిన ఎంపి అర్వింద్...
- నిజామాబాద్ లో పాల్గొన్న ఎమ్మెల్యేలు,రైతులు...

**కబురు న్యూస్,నిజామాబాద్,జనవరి 15 :**




జాతీయ పసుపు బోర్డును ఢిల్లీ నుంచి వర్చువల్ గాకేంద్రమంత్రి పీయూష్ గోయల్, ఎంపీ అరవింద్ ధర్మపురి ప్రారంభించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంగా పని చేయనున్న పసుపు బోర్డు ను నగరంలోని ఓ ప్రైవేట్ హోటల్ లో ఏర్పాటు చేయగా మంగళవారం ప్రారంభించారు. నిజామాబాద్ లో జరిగిన ప్రారంభ కార్యక్రమంలో పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, నిజామాబాద్ ఆర్మూర్ ఎమ్మెల్యేలు దన్ పాల్ సూర్యనారాయణ గుప్తా రాకేష్ రెడ్డి, స్పైసెస్ బోర్డు నేషనల్ సెక్రటరీ రమశ్రీ సుబ్రహ్మణ్యం లు రైతులు పాల్గోన్నారు. ఈ సందర్భంగా కేంద్ర వాణిజ్య మంత్రి పియుష్ గోయల్ మాట్లాడుతూ,ప్రధాని మోడి అశీస్సుల కారణంగానే పసుపు బోర్డు నిజామాబాద్ లో ఏర్పాటు చేశామని, పసుపు రైతులకు అలాగే తొలి పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి కి అభినందనలు తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా రైతుల ఉత్పత్తులు ఇతర అనేక ఉత్పత్తులు గతంలో ఎక్కువగా ఎగుమతి అయ్యేవి కాదని, ప్రధాని మోడీ కృషితో ఆ పరిస్థితి మారిందన్నారు. తెలంగాణ, ఆంధ్రాలో నాణ్యమైన పసుపు పండిస్తారని అందుకే నిజామాబాద్ లో కేంద్రం పసుపు బోర్డు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నిజామాబాద్ లో జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు కోసం ఎంపీ ధర్మపురి అరవింద్ కృషి చాలా ఉందని, పసుపు సాగు నాణ్యత మరింత పెంచాల్సిన అవసరం ఉందన్నారు. పసుపు ప్రాధాన్యం కరోనా సమయంలో అందరికీ తెలిసిందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా మార్కెటింగ్ ఎగుమతి రవాణా అన్నింటిపై కేంద్రంఆధ్వర్యంలో పసుపు బోర్డు దృష్టి సారిస్తుందని, 40 ఏళ్ళ రైతుల పసుపు బోర్డు కల నిజం చేశామన్నారు. నిజామాబాద్ కేంద్రంగా పసుపు బోర్డు పని చేస్తుందని దీని వల్ల పసుపు రైతుల అభివృద్ధికి మరింత ఊతమిస్తుందన్నారు. ఇప్పటి నుంచే పసుపు బోర్డు పనిచేయడం ప్రారంభిస్తుందని, స్పైస్ బోర్డు నిధులను ప్రస్తుతం దీనికి ఉపయోగిస్తామన్నారు. వచ్చే బడ్జెట్లో పసుపు బోర్డుకు తగిన నిధులు ఇస్తామని, పసుపు బోర్డు కు తగ్గిన అధికారులు సిబ్బందిని కేటాయిస్థామన్నారు. రెండేళ్లలో పసుపు ఉత్పత్తి రెండింతలు చేస్తామని, పెద్ద ఎత్తున ఎగుమతులను ప్రోత్సహిస్తాము అన్నారు. అనంతరం ఎంపీ ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ తెలంగాణలో పసుపు బోర్డు కోసం నాలుగు దశబ్ధాలుగా రైతులు పోరాటం చేస్తున్నారన్నారు.రైతుల శ్రేయస్సు కోసం పసుపు బోర్డును నిజామాబాద్ లో ఏర్పాటు చేసిన ప్రధాని మోడికి కేంద్రమంత్రులకు ధన్యవాదాలు తెలిపారు.మోడి నిజామాబాద్ రైతులకు ఇచ్చిన మాటకు కట్టు బడి పసుపు బోర్డు ఏర్పాటు చేయడం పసుపు పండించే రైతులకు మేలు కలుగుతుందన్నారు.

# లబ్ధిదారుల జాబితాల రూపకల్పనకై పకడ్బందీగా క్షేత్రస్థాయి పరిశీలన

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు...

**కబురు న్యూస్,నిజామాబాద్ కలెక్టరేట్,జనవరి 15 :**



గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం ఈ నెల 26 నుండి అమలులోకి తెస్తున్న రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన జరిపి గ్రామ సభల ద్వారా అర్హులైన లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు.బుధవారం ఆయన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి అదనపు కలెక్టర్లు, మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల జిల్లా అధికారులతో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా చూడాలన్నారు. లబ్ధిదారుల జాబితాను రూపొందించడంలో అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ నెల 16 నుండి 20వ తేదీ వరకు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి జాబితాను రూపొందించాలని ఆదేశించారు. ఈ నెల 21 నుండి చేపట్టనున్న గ్రామ సభలలో ఆ జాబితాను ప్రవేశపెట్టి, ఆమోదం పొందిన మీదట అర్హుల జాబితాను కలెక్టర్ కార్యాలయంలో అందించాలని సూచించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద అర్హులైన కుటుంబానికి సంవత్సరానికి 12 వేల రూపాయలు, మొదటి విడతగా 6 వేల రూపాయలు అందించడం జరుగుతుందని, భూమిలేని నిరుపేదలు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కనీసం 20 రోజులపాటు పని దినాలు ఉన్న వారి వివరాలతో అర్హుల జాబితా రూపొందించాలని, ఉపాధి హామీ కూలీల ఆధార్ కార్డును అనుసంధానం చేయడం జరిగిందని తెలిపారు. రైతు భరోసా పథకానికి అర్హులైన వారి జాబితా తయారు చేయాలని,ఎట్టి పరిస్థితులలో సాగుకు యోగ్యం కానీ భూములు,గుట్టలు,నివాసాలు కలిగిన ఇతర భూములు,వెంచర్లు,భూ సేకరణ కింద తీసుకున్న సాగునీటి ప్రాజెక్టులు,చెరువులు,కాలువలు,రైల్వే లైన్,రహదారుల కోసం తీసుకున్న భూముల వివరాలు జాబితాలో ఉండకూడదని తెలిపారు.సాగుకు యోగ్యంగా ఉండే భూముల వివరాలతో జాబితా తయారు చేయాలని,వ్యవసాయ అధికారులు రూపొందించిన జాబితాను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని తెలిపారు.రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తుదారుల పూర్తి వివరాలను నమోదు చేయాలని,గ్రామీణ ప్రాంతాలలో నివసించే వారి వార్షిక ఆదాయం లక్షా 50 వేల రూపాయలు,పట్టణ ప్రాంతాలలో నివసించే వారికి 2 లక్షల రూపాయలకు మించి ఉండకూడదని తెలిపారు.రేషన్ కార్డులలో పేర్ల తొలగింపులు,కొత్త పేర్లను చేర్చడం వంటివి కూడా చేయాల్సి ఉంటుందని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియ జిల్లాలో దాదాపుగా పూర్తయ్యిందని,అర్హులైన వారి జాబితా రూపకాలపనకై క్షేత్రస్థాయిలో మరోమారు సమగ్ర పరిశీలన జరపాలని,వార్డు సభలు,గ్రామ సభల ద్వారా అర్హులైన వారి జాబితా రూపొందించి మండల పరిషత్ అభివృద్ధి అధికారుల లాగిన్ ద్వారా కలెక్టర్ లాగిన్ కు పంపించాలని సూచించారు.క్షేత్రస్థాయి పరిశీలనకు పంచాయతీ కార్యదర్శులు,మండల వ్యవసాయ విస్తరణాధికారులు,ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులు,రెవెన్యూ సిబ్బందితో కూడిన బృందాలు పరిశీలన ప్రక్రియ నిర్వహిస్తారని తెలిపారు.ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా,ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా,ఆయా సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూరేలా పూర్తి పారదర్శకత,నిబద్ధతతో క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియను నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. టెలీ కాన్ఫరెన్స్ లో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఇన్ సర్వీస్ వైద్యులకు సుప్రీంకోర్టులో ఊరట

**కబురు న్యూస్,హైదారాబాద్,జనవరి 15 :**




తెలంగాణ స్థానికత కలిగి గతంలో తెలంగాణ రాష్ట్రం బయట ఎంబిబిఎస్ పూర్తిచేసిన ఇన్ సర్వీస్ వైద్యులకు పీజీ వైద్య విద్య అడ్మిషన్లలో అవకాశం కల్పించాల్సిందిగా బుధవారం రోజున సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.ప్రధానంగా ఇన్ సర్వీస్ వైద్యుల తరపున అడ్వకేట్ శ్రీరామ్ సుప్రీంకోర్టులో వాదనలు వినిపిస్తూ తెలంగాణ స్థానిక కలిగి గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న పరిస్థితుల దృష్ట్యా కేవలం ఎంబిబిఎస్ చదువు మాత్రమే తెలంగాణ బయట పూర్తి చేసి తిరిగి సొంత రాష్ట్రంలో సుదీర్ఘకాలం కాంట్రాక్ట్ వైద్యులుగా సేవలందిస్తూ,తెలంగాణ స్థానికత ఆధారంగా రెగ్యులర్ ప్రభుత్వ సర్వీసులో చేరి సుమారు 6 నుంచి 10 సంవత్సరాల కాలం పాటు తెలంగాణ ప్రజలకు సేవలు అందిస్తున్నారు.వారికి ఇన్ సర్వీస్ లో పీజీ చేసే అర్హత వారికి ఉందని వాదనలు వినిపించారు.వాదనల అనంతరం సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఇన్ సర్వీస్ వైద్యుల అభ్యర్థనకు అనుకూలంగా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తూ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున వాదిస్తున్న న్యాయవాదులు శంకర్ నారాయణ అలాగే శ్రవణ్ కుమార్ కరణంలకు వెంటనే అభ్యర్థులకు పీజీ అడ్మిషన్లలో అవకాశం కల్పించాలని సూచనలు చేసారు.అందుకు ప్రభుత్వ తరపున లాయర్లు కూడా సుముఖత వ్యక్తం చేసి తెలంగాణ ఇన్ సర్వీస్ వైద్యులకు పీజీ అడ్మిషన్లలో అవకాశం కల్పిస్తామని సుప్రీంకోర్టు న్యాయమూర్తి ముందు ఒప్పుకోవడం జరిగింది.ఎట్టకేలకు సుప్రీంకోర్టులో న్యాయం జరిగినందుకు ఇన్ సర్వీస్ అభ్యర్థులు హర్షం వ్యక్తం చేస్తూ,తెలంగాణ ఇన్ సర్వీస్ అభ్యర్థుల తరపున సానుకూలంగా స్పందించిన తెలంగాణ ప్రభుత్వానికి,ముఖ్యంగా అభ్యర్థుల తరపున ప్రత్యేక చొరవ తీసుకున్న ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు ధన్యవాదాలు తెలియజేసారు.

# బస్తీదావఖానాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎంహెచ్ వో



కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్, జనవరి 15 :

బస్తీ దవాఖానాల్లో నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని డీఎంహెచ్ వో రాజశ్రీ అన్నారు.బుధవారం ఖానాపూర్,నాగారం బస్తీదావఖానా లను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. వ్యాధినిరోధక టీకాల కార్యక్రమాన్ని ,ఇతర వైద్యసేవలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని మాట్లాడుతూ ప్రతి ఆశ కార్యకర్త డ్యూ లిస్టును మెయింటైన్ చేస్తూ ఒకరోజు ముందే టీకాలు ఎవరికి ఇవ్వాలో వారిని బస్తి దావఖానాలకు వచ్చేలా చూడాలన్నారు.వ్యాక్సిన్ క్యారియర్ ఐస్ ప్యాక్సులో కూలింగ్ ఉండేలా చూడాలన్నారు.బస్తీ దావకానాల్లో,ఆరోగ్య కేంద్రాల్లో శుభ్రతను పాటిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుకూలంగా ప్రతి ఉద్యోగి పనిచేయాలన్నారు.ముఖ్యంగా సమయపాలన పాటిస్తూ,ప్రతిరోజు ఓపిని చూడాలని,లీవ్స్ రిజిస్టర్ మైంటైన్ చేస్తూ,లీవ్స్ ను డిప్యూటీ డిఎంహెచ్వోల అనుమతి తీసుకోవాలని,డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ లు వారి స్థానంలో ఇతరులను వారికి బదులు నియమించాలని కోరారు.ఖానాపూర్ బస్తి దావకాన స్థానిక మొదక్పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి,నాగారం బస్తీ దావకాన వారు స్థానిక పట్టణా ఆరోగ్య కేంద్రం సీతారాం నగర్ కాలనీ నుండి సరిపడా మందులను తీసుకోవాలన్నారు.రికార్డులు మెయింటైన్ చేయాలని,క్షేత్రస్థాయిలో గృహ సందర్శన చేసి వ్యాధిగ్రస్తులను బస్తీ దావకానకు తరలించేలా ఆశాలు,ఏఎన్ఎంలు చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు,ఏఎన్ఎం లు,ఆశాలు పాల్గొన్నారు.

# పసుపు బోర్డు ఏర్పాటుకు ఓ యువతి ముగ్గుతో ధన్యవాదాలు




– మోడికి ఎక్స్ లో పోస్ట్ చేసిన ఎంపి అర్వింద్...

కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,జనవరి 15 :

నిజామాబాద్ కు జాతీయ పసుపు బోర్డును ఏర్పాటు చేయడం పట్ల ఎంపీ అర్వింద్ కు ఓ యువతి వినూత్నంగా ధన్యవాదాలు తెలిపింది.నిజామాబాద్ నగరంలోని బోర్గాం(పి)కి చెందిన ఫోటోగ్రాఫర్ మల్లేష్ కుమార్తె చిన్నకరి భవాని కోటగల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ రెండో సంవత్సరం చదువుతోంది.సంక్రాంతి పండగ సంధర్బంగా వేసిన ముగ్గులో మోడీ,అరవింద్,కమలం పువ్వు చిత్రాలు గీసి వీరిద్దరిని ఇందూరు ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని పేర్కొంది.కాగా సోషల్ మీడియా ద్వారా ఈ చిత్రాన్ని చూసిన ఎంపి అర్వింద్ యువతి వేసిన ముగ్గు తనని మంత్రముగ్ధున్ని చేసిందని,తమ పట్ల యువతికి ఉన్న అభిమానానికి ధన్యవాదాలు తెలియజేశారు.సంబదిత ముగ్గు పోటోను నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్ ప్రధాని మోడికి ఎక్స్ లో పోస్ట్ చేశారు.

# బోధన్ అయ్యప్ప స్వామి ఆలయంలో మకర జ్యోతి వెలుగు...



కబురు న్యూస్,బోధన్ జనవరి 15..

బోధన్ పట్టణం రాకాసిపేట్ లో గల భీముని గుట్టపై గల అయ్యప్ప స్వామి ఆలయంలో మకర జ్యోతి వెలిగించారు. ప్రతి ఏడాది ఎంతో నియమ నిష్టలతో అయ్యప్ప స్వాములు మాలధారణ చేసి



ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా కేరళ రాష్ట్రంలోని శబరిమలైలో మకర జ్యోతి వెలిగించిన రోజే భీముని గుట్టపై జ్యోతిని వెలిగించడం ఆచారంగా బోధన్ అయ్యప్ప స్వాములు కొనసాగిస్తున్నారు. ఆచారంలో భాగంగా భక్తి శ్రద్ధలతో జ్యోతిని మకర సంక్రాంతి నాడు వెలిగించినట్లు ఆలయ అర్చకులు సంతోష్ శర్మ తెలిపారు.

# రామగిరి మండలంలో ఘనంగా సంక్రాంతి కనుమ వేడుకలు

కబురు న్యూస్, రామగిరి జనవరి 15.

రామగిరి మండలంలో మంగళ, బుధ వారాలలో ఘనంగా సంక్రాంతి, కనుమ వేడుకలు జరిగాయి. ఆయా గ్రామాలలో దేవాలయాలలో పూజలు నిర్వహించారు. మహిళలు ఇండ్లలో వ్రతాలు నిర్వహించారు. కనుమ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. మహిళలు ఒకరింటికి ఒకరు వెళ్లి కుంకుమ బొట్టు పెట్టుకుంటూ, నోముకున్న వస్తువులను అందించి, కుటుంబం సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. బంధువులు, చుట్టాలతో ప్రతి ఇంటింటా సంబరాలు ఘనంగా జరిగాయి.



మరియు మహిళలు ఉదయాన్నే లేచి ఇంటిముందు రంగురంగుల ముగ్గుల తో సుందరంగా అలంకరించుకొని , పిల్లలు పెద్దలు గాలిపటాలను ఎగరవేసి ఈ పండుగను చాలా గొప్పగా జరుపుకున్నారు.

# పొలిటికల్ జట్టు విజయం



కబురు న్యూస్, రామగిరి జనవరి 15.

దివంగత శ్రీపాదస్మారక క్రికెట్ టోర్నమెంట్లో మంగళవారం రాజకీయ జట్టు మీడియా జట్ల మధ్య జరిగిన మ్యాచ్లో పొలిటికల్ జట్టు విజయం సాధించింది. తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న మీడియా జట్టు నిర్ణీత 12 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 107 పరుగుల సాధించింది. అనంతరం 108 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన బర్ల శ్రీనివాస్ సారథ్యంలోని పొలిటికల్ జట్టు ఓపెనర్ మాజీ ఎంపిటిసి కొట్టే సందీప్ తొలి బంతి నుండే బౌలర్లపై విరుచుకుపడుతూ పరుగుల వరద పారించాడు. ఈ క్రమంలో అర్థ సెంచరీ చేసిన సందీప్ బౌలర్లకు చుక్కలు చూపిస్తూ మైదానం నలుమూలల భారీ షాట్లు కొడుతూ ప్రేక్షకులను అలరించాడు. వికెట్ నష్టపోకుండా రాజకీయ జట్టు లక్ష్యాన్ని సాధించింది. ఒంటి చేత్తో జట్టును గెలిపించిన సందీప్ కు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వనమా రామచంద్రరావు మేన్ ఆఫ్ ద మ్యాచ్ అందజేశారు.

# ఘనంగా డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు...

- డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి సేవలు మరువలేనివి...
- తెలంగాణ యూత్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్వి అర్జున్..

కబురు న్యూస్, హుజురాబాద్/ వీణవంక, జనవరి 15.

హుజురాబాద్ ఏరియా ఆసుపత్రి లాప్రోస్కోపీ సర్జన్, జమ్మికుంట ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ పారుపేల్లి శ్రీకాంత్ రెడ్డి సేవలు పేద ప్రజలు ఎన్నటికి మరువలేనివని తెలంగాణ యూత్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్వి అర్జున్ పేర్కొన్నారు. బుధవారం డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఎస్ఆర్ ఆస్పత్రిలో శ్రీకాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చేత కేక కట్ చేసి కేకు తినిపించి, ఆయనకు పుష్పగుచ్చాలు అందజేసి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి మారుమూల గ్రామం నుంచి పేద కుటుంబం నుండి వైద్యుడిగా ఎదిగి, ఎంతోమందికి నిస్వార్థంగా సేవలందిస్తూ.. పేద ప్రజల ప్రాణాలు రక్షిస్తున్న గొప్ప వైద్యుడు అన్నారు. ఎంతోమందికి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని తక్షణమే స్పందించి సరైన సమయంలో సరైన వైద్యం అందించి ప్రాణాలు రక్షించిన పేదల వైద్యుడు శ్రీకాంత్ రెడ్డి అని కొనియాడారు. అలాంటి వైద్యుడు శ్రీకాంత్ రెడ్డి నిండా నూరేళ్లు జీవించి పేద ప్రజలకు మరెన్నో సేవలందించాలని ఆకాంక్షించారు.

# ఆర్.జి-3, అడ్రియాల ఏరియాలలో పర్యటించిన స్టాండింగ్ కౌన్సిల్ శ్రీహర్షరెడ్డి

కబురు న్యూస్, రామగిరి జనవరి 15

సింగరేణి సంస్థ స్టాండింగ్ కౌన్సిల్ శ్రీహర్షరెడ్డి బుధవారం రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలో పర్యటించారు. జి.యం. కార్యాలయానికి విచ్చేసిన వారిని రామగుండం-3 ఏరియా జనరల్



మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు సన్మానించారు. ఈ సందర్భంగా రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలకు సంబంధించిన పెండింగ్ కోర్టు కేసులు తదితర అంశాలపై చర్చించారు. అనంతరం అడ్రియాల లాంగ్ వాల్ గనిని సందర్శించారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ కొలిపాక నాగేశ్వరరావు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఎం.రామ్మోహన్, పర్సనల్ మేనేజర్ ఎం.రవీందర్ రెడ్డి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డిప్యూటీ ఎస్టేట్స్ మేనేజర్ కె.ఐలయ్య, డిపిఎం గుర్రం శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి...



కబురు న్యూస్,బోధన్ జనవరి 15..

వాహనదారులు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ సిఐ చందర్ రాథోడ్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని బస్టాండ్ ప్రాంగణంలో ఉన్న ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ చందర్ రాథోడ్ మాట్లాడుతూ సీట్లకు పరిమితికి మించి ప్రయాణికులను ఆటోలలో ఎక్కించరాదని సూచించారు. వాహనాలు జాగ్రత్తగా నడపాలని, అజాగ్రత్తగా నడిపినట్లయితే రవాణా శాఖ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు ఎమ్మెల్సీకవితకు లేదు... కాంగ్రెస్ నాయకులు



– అధికారం పోగానే ఎమ్మెల్సీకి ప్రజలు గుర్తుకొచ్చారు...

కబురు న్యూస్ వర్ని , జనవరి 15

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం రైతులకు రెండు లక్షల రుణమాఫీతో పాటు సన్న రకం ధాన్యానికి క్వింటాలకు 500 బోనస్ కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదని కాంగ్రెస్ నాయకులు యలమంచిలి శ్రీనివాసరావు పాత బాలకృష్ణ అన్నారు. వర్ని మండల కేంద్రంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత బాన్సువాడకు వచ్చి ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ఆమె చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తగిన బుద్ధి చెప్తారన్నారు. ఎమ్మెల్సీగా గెలిచిన నాటినుండి బాన్సువాడ నియోజకవర్గానికి ఎన్నిసార్లు వచ్చారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఉద్యమ సమయంలో బిఆర్ఎస్ పార్టీ కోసం పనిచేసిన వారికి ఎంతమందికి బిఆర్ఎస్ పార్టీ ప్రాధాన్యమిచ్చిందో బాన్సువాడ నియోజకవర్గ ప్రజలందరికీ మర్చిపోవద్దన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు సంక్షేమ ఫలాలతో పాటు అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎలమంచిలి శ్రీనివాసరావు, మాసాని శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాత బాలకృష్ణ, కిషోర్ యాదవ్, నందు పటేల్,మంత్రి గణేష్, వెంకటరెడ్డి, బండి సాయిబు యాదవ్, నవీన్ రెడ్డి,

# బాన్సువాడలో ఘనంగా పంచ కళ్యాణ మహోత్సవం

కబురు న్యూస్ బాన్సువాడ, జనవరి 15

బాన్సువాడ పట్టణంలోని టీచర్స్ కాలనీలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మంగళవారం సిద్ధి వినాయక వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పంచ కళ్యాణ మహోత్సవంతో పాటు మహిళలు నోము వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తిశ్రద్ధలతో మహిళలు పూజలు నిర్వహించి ఒకరినొకరు నోములు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కమిటీ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.





# జెసిఐ ఇందూరు ఆద్వర్యంలో సంక్రాంతి సంబరాలు

కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,జనవరి 15 :

జెసిఐ అలుమ్ని క్లబ్, జెసిఐ ఇందూరు ఆద్వర్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు.మంగళవారం నిజామాబాదు నగరంలోని ఇంద్రాపూర్ లో పిల్లలకు గాలిపటాలు మిఠాయిలు పంపిణీ చేశారు.మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు పంపిణీ



చేశారు.ఈ కార్యక్రమంలో జేఏసి ఉపాద్యక్షులు జిల్కర్ విజయానంద్,జేసిఐ ఇందూర్ అధ్యక్షురాలు పెందోటి గౌతమి,కార్యదర్శి కె.జైపాల్,జోన్ ఆఫీసర్ నయన్,ప్రోగ్రామ్ చైర్మెన్ కోడూరు శ్రీనివాస్,పూర్వాధ్యక్షులు బ్రహ్మం,పి.చంద్రశేఖర్,గంగాదాస్,లావణ్య,మనోజ్,సభ్యులు నాగేందర్,నాగరాజు,నిపున్,స్వరూప్ పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

**కబురు న్యూస్, హైదరాబాద్ జనవరి 15**

ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా సమర్థవంతంగా కార్యాచరణను అమలు చేయాలని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు, ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్చి మంత్రి శ్రీమతి కొండా సురేఖ కలెక్టర్లను ఆదేశించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమమే పరమావధిగా ఈ నెల 26 నుంచి అమలు చేయనున్న నూతన పథకాలను నిబద్ధతతో అమలు చేసి, ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలని మంత్రి సురేఖ సూచించారు. రాజ్యాంగం అమలులోకి వచ్చి 26 జనవరి 2025 నాటికి 75 సంవత్సరాలు అవుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పథకాలను ప్రతిష్టాత్మకంగా అమలు చేసేందుకు నిర్ణయించింది. ఈ నేపథ్యంలో మంత్రి సురేఖ మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల కలెక్టర్లు రాహుల్ రాజ్, వల్లూరు క్రాంతి, మిక్కిలినేని మను చౌదరిలతో ఢిల్లీ నుంచి గూగుల్ మీట్ ద్వారా సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లాకు పలువురు ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, ఉమ్మడి మెదక్ జిల్లా నోడల్ ఆఫీసర్ హరి చందన, పలు శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుకు సంబంధించిన పథకాల అమలు విధివిధానాలు, లబ్దిదారుల ఎంపిక, క్షేత్రస్థాయిలో తీసుకుంటున్న చర్యలు తదితర అంశాల పై మంత్రి సురేఖ కలెక్టర్లతో చర్చించారు. రాజకీయ ప్రమేయం లేకుండా, మానవతా దృక్పథంతో పథకాల ప్రయోజనాలు పేద ప్రజలకు అందేలా చర్యలు చేపట్టాలని మంత్రి సురేఖ అధికారులను ఆదేశించారు. ఈ దిశగా ప్రభుత్వ పరంగా సంపూర్ణ సహకారం అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు.

భూ భారతి పోర్టల్ లో నమోదైన పట్టాదారులు మాత్రమే రైతు భరోసా పథకం కింద అందించే ఆర్థిక సహాయానికి అర్హులని మంత్రి సురేఖ కలెక్టర్లకు స్పష్టం చేశారు. వ్యవసాయ యోగ్యమైన భూములకు మాత్రమే రైతు భరోసా అందేలా కఠినంగా విధివిధానాలను అమలు చేయాలని నిర్దేశించారు. రియల్ భూములు, నాలా కన్వర్ట్ అయిన భూములు, లే ఔట్ భూములు, మైనింగ్ భూములు, గోదాములు, ఫంక్షన్ హాళ్ళు నిర్మించిన భూములు తదితర భూములకు ఈ పథకం వర్తించదని స్పష్టం చేశారు. జిల్లా, మండల స్థాయిలో ఈ పథకం అమలుకు నోడల్ ఆఫీసర్ల సేవల వినియోగించుకోవాలని సూచించారు. తమ భూములకు సంబంధించిన వివరాలను రైతుల నుంచి డిక్లరేషన్ తీసుకుంటే భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా వుంటుందని, ఈ దిశగా ఆలోచన చేయాలని మంత్రి సురేఖ కలెక్టర్లకు సూచించారు.

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలుకు కుటుంబాన్ని యూనిట్ తీసుకుంటున్నట్లు మంత్రి కలెక్టర్లకు తెలిపారు. ఈ పథకం కింద భూమి లేని పేద వ్యవసాయ కూలి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందివ్వనున్నట్లు తెలిపారు. నిబంధనల ప్రకారం ఉపాధి హామీ కింద కనీసం 20 రోజులు పనిచేసినవారు లబ్దిదారులుగా గుర్తించబడతారని తెలిపారు. గ్రామ సభలను నిర్వహించి మార్గదర్శకాల అనుగుణంగా లబ్ధిదారులను గుర్తించాలని సూచించారు. ఆయా జిల్లాల్లోని జాబ్ కార్డుల వివరాలను మంత్రి సురేఖ ఆరా తీశారు.

ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో భాగంగా అమలు చేస్తున్న విధివిధానాలను మంత్రి సురేఖ కలెక్టర్లతో చర్చించారు. సీఎం రేవంత్ రెడ్డిగారి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇళ్ళ యాప్ ద్వారా గుర్తించిన వారిలో అత్యంత నిరుపేదలుగా గుర్తించిన వారికి మొదటి ప్రాధాన్యతను ఇవ్వాలని సూచించారు. గ్రామసభలు, మున్సిపాలిటీలు, కార్పోరేషన్లలోని వార్డుల్లో అర్హుల జాబితాల రూపకల్పన పై మంత్రి సురేఖ కలెక్టర్లను ఆరా తీశారు. జనవరీ 26 నాటికి లబ్దిదారుల జాబితాను వెల్లడించే విధంగా సన్నద్ధంగా వుండాలని సూచించారు. ఇందిరమ్మ కమిటీలతో సంప్రదించి లబ్దిదారులు ఎంపిక పూర్తి పారదర్శకతతో జరిగేలా కార్యాచరణను అమలు చేయాలని కలెక్టర్లను మంత్రి నిర్దేశించారు.

గతంలో అమలు చేసిన మార్గదర్శకాల మేరకే రేషన్ కార్డుల జారీ ప్రక్రియను చేపట్టాలని మంత్రి అధికారులకు సూచించారు. ఒక వ్యక్తికి ఒకే చోట రేషన్ కార్డు వుండేలా చర్యలు తీసుకోవడంతో పాటు 'వన్ రేషన్ %-% వన్ స్టేట్' గా రేషన్ కార్డులు జారీ ప్రక్రియను చేపట్టాలని సూచించారు. నిరుపేద వర్గాలకు రేషన్ కార్డుల ద్వారా అందించే ప్రయోజనాలు వారి కుటుంబాలను నిలబెడతాయని ఈ విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని, అర్హత వున్న ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు మంజూర కావాలని మంత్రి కలెక్టర్లకు సూచించారు.

కొత్తగా అమలు చేయనున్న పథకాలకు సంబంధించి ఎమ్మెల్యేలు హరీష్ రావు, సునీతా లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి తదితర ప్రజా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సురేఖ సమాధానమిచ్చారు. పథకాలు అమలు నిరంతర ప్రక్రియని, అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాల ప్రయోజనాలు దక్కుతాయని మంత్రి సురేఖ వారికి స్పష్టం చేశారు. నూతన పథకాల అమలుకు సంబంధించి మండల స్థాయిలో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసి ప్రజల సందేహాలను తీర్చాలని మంత్రి కలెక్టర్లకు సూచించారు. నియోజకవర్గాల స్థాయిలో వాట్సప్ గ్రూపులు ఏర్పాటు చేసి, తనను చేర్చాలని, దీంతో పథకాల అమలు తీరును తెలుసుకోవడానికి తనకు అవకాశముంటుందని మంత్రి సురేఖ ప్రజాప్రతినిధులకు కోరారు. సర్వసన్నద్ధంగా వుండి జనవరి 26 నుంచి నూతన పథకాల అమలులో ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా అత్యుత్తమ పనితీరును కనబర్చాలని మంత్రి కలెక్టర్లకు సూచించారు. నిర్లక్ష్యం వహించినట్లు తన దృష్టికి వస్తే కఠిన చర్యలకు వెనుకాడనని మంత్రి సురేఖ హెచ్చరించారు. అతి త్వరలో మరో మీటింగ్ ద్వారా నూతన పథకాల అమలు పై కూలకషంగా చర్చిస్తామని మంత్రి సురేఖ తెలిపారు.

# రైతు రుణమాఫీ జరగలేదు

**ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి ,డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పైసలకు అమ్ముడుపోయిన బ్రోకర్ ,దొంగ జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కూమార్**

**కరీంనగర్ జిల్లా సమీక్ష సమావేశంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ నా పైన దాడి చేశాడు.**



**కబురు న్యూస్, హైదరాబాదు జనవరి 15**

ఎమ్మెల్యే సంజయ్ పైన నేను దాడి చేసినట్లు కోన్ని మీడియా ఛానెల్స్ ప్రచారం చేసి, వార్తలు రాశారనీకరీంనగర్ జిల్లా సమీక్ష సమావేశంలో వాస్తవాలను చూపించేందుకు ఈరోజు మీడియా సమావేశం ఏర్పాటు చేశాననీమా నియోజకవర్గంలో రైతు రుణమాఫీ జరగలేదని సమీక్ష సమావేశంలో ప్రశ్నించాను... ప్రశ్నిస్తుంటే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాపైన రన్నింగ్ కామెంట్స్ చేశారన్నారుకేసీఆర్ లేకపోతే జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వార్డ్ మెంబర్ కూడ గెలవలేడు.కేసీఆర్ దయతోనే సంజయ్ కూమార్ ఎమ్మెల్యేగా గెలిచా డు.నన్ను డిస్ క్వాలిపై చేయాలని స్పీకర్ కు ఫిర్యాదు చేశాడనీహుజురాబాద్ ప్రజలు నన్ను గుండెల్లో పెట్టుకొని గెలిపించారు.నన్ను డిస్ క్వాలిపై చేయడానికి నేను నామినేటెడ్ పోస్టులో లేను.ఆనాడు మంత్రిగా ఉన్నటువంటి డీకే అరుణ పైన రేవంత్ రెడ్డి ఇష్టం వచ్చినట్లు మాట్లాడాడనీఅలా మాట్లాడిన రేవంత్ రెడ్డి పైన కాంగ్రెస్ పార్టీ కేసు పెట్టలేదు.మా పార్టీ నుంచి గెలిచిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కూమార్ ను దొంగ అంటే నాపైన కేసులు పెడుతున్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల పైన అమలు కోసం నేను ప్రశ్నిస్తుంటే నాపైన రేవంత్ రెడ్డి 28 కేసులు పెట్టాడన్నారుకరీంనగర్ జిల్లా సమీక్ష సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల పైన నేను ప్రశ్నిస్తుంటే నాపైన పీడీ యాక్ట్ పెట్టారనీరేవంత్ రెడ్డి చీఫ్ మినిస్టర్ కాదు, చుమ్మా మినిస్టర్ .క్రిమినల్ కేసులో రేవంత్ రెడ్డి నంబర్ 1. బ్లాక్ మెయిలర్ , ఛీటర్ , బ్రోకర్ , ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ రేవంత్ రెడ్డి.భువనగిరిలో మా పార్టీ కార్యాలయం పైన దాడి చేసి, కేసీఆర్ ఫొటోను నేలకేసి కొట్టేందుకు ఎన్ని గుండెలు రా....మీకు రేవంత్ రెడ్డి.కేసీఆర్ లేకపోతే తెలంగాణ రాష్ట్రం వచ్చేదేనా.కేసీఆర్ ఫోటోను నేలకేసి కొడుతుంటే ప్రజల గుండెల్లో బుల్లెట్ గుచ్చుకుంది.మా పైన దాడులు చేస్తే మేము ప్రతిదాడులు చేస్తాం

# పండగ సమయంలోనూ పనే!

**రెండు రోజులు విధులు నిర్వర్తించిన జలమండలి ఉద్యోగులు**

**అభినందించిన ఎండీ అశోక్ రెడ్డి, ఈడీ మయాంక్ మిట్టల్**

**కబురు న్యూస్, హైదరాబాద్ జనవరి 15**

సమయాల్లోనూ జలమండలి ఉద్యోగులు విధులు నిర్వర్తించారు. సంక్రాంతి సమయంలో అందరూ సంతోషంలో మునిగిపోతే వీరు మాత్రం పనిలో నిమగ్నమయ్యారు. నగరంలో తలెత్తిన పలు సమస్యలను పరిష్కరించారు. కేపీహెచ్బీ, అమీర్పేట్, పంజాగుట్ట, మూసాపేట్, బంజారాహిల్స్, జగద్గిరిగుట్ట, ప్రగతినగర్ తదితర ప్రాంతాల్లో రోడ్లపై ఏర్పడ్డ లీకేజీలు, సీవరేజ్, ఇతర సమస్యలను పరిష్కరించడానికి రాత్రి పగలు తేడా లేకుండా పని చేశారు. అవసరమైన చోట్ల పోలీసు, ట్రాఫిక్, జీహెచ్ఎంసీ, ట్రాన్స్ కో, టీజీఎస్పీడీసీఎల్ శాఖల అధికారులతో సమన్వయం చేసుకున్నారు.

**చేపట్టిన పనులు..**

మూసాపేట్ లో రెండు రోజుల పాటు రాత్రి సమయాల్లోనూ రోడ్ క్రాసింగ్ పనులు చేశారు.



కేపీహెచ్బీ పరిధిలోని ఫోరమ్ మాల్ సర్కిల్ దగ్గర సీవరేజ్

పైపులైన్ నిర్మాణ పనులు చేపట్టారు.

మూసాపేట్ లోని ఆంజనేయనగర్ లో సీవరేజ్ పైపులైన నిర్మాణ పనులు చేశారు.

బంజారాహిల్స్ రోడ్ నంబర్.10 లో ఏర్పడ్డ లీకేజీని అరికట్టారు.

జగద్గిరిగుట్టలోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద ఏర్పడ్డ లీకేజీని అరికట్టారు.

ప్రగతి నగర్ లో నీటి సరఫరా పెంచడానికి గ్యాప్ క్లోజర్ పనులు నిర్వహించారు.

పంజాగుట్ట క్రాస్ రోడ్స్ లో సీవరేజ్ పైపులైన్ డ్యామేజ్ కావడంతో దానికి మరమ్మతులు నిర్వహించారు. ఈ పనులన్నింటిని సంబంధిత సర్కిళ్ల జీఎంలు, సెక్షన్ల మేనేజర్లు పరిశీలించారు.

ఈ సమయంలో నగరంలోని రోడ్లు ఖాళీగా ఉండటంతో.. వాటిపై ఉన్న సమస్యలను పరిష్కరించడానికి ఇదే మంచి సరైన సమయమని భావించి మరమ్మతులు చేపట్టారు. సాధారణ సమయంలో ఇలాంటి పనులు నిర్వహిస్తే ప్రజలకు ఇబ్బంది కలిగే అవకాశముండటంతో ఇప్పుడు వాటిని చేపట్టారు. పండగ సమయాల్లోనూ పని చేసిన జలమండలి సిబ్బంది, అధికారులను ఎండీ అశోక్ రెడ్డి, ఈడీ మాయాంక్ మిట్టల్ అభినందించారు.

# రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఆహార భద్రత కార్డుల ఫ్లాగ్ షిప్ ప్రోగ్రాం పై అవగాహన...

**- మండల స్పెషల్ ఆఫీసర్ డి కొమురయ్య...**

**కబురు న్యూస్, ప్రతినిధి, వీణవంక, జనవరి 15.**

తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు ఫ్లాగ్ షిప్ కార్యక్రమంలో భాగంగా వీణవంక మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం మండల స్పెషల్ ఆఫీసర్ డి కొమురయ్య అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సులో అధికారులకు, సిబ్బందికి నాలుగు పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఆహార భద్రత కార్డు ( రేషన్ కార్డు ) మొదలైన కార్యక్రమాలపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేయుటకు, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ అధికారులు, వ్యవసాయ అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామ ప్రత్యేక అధికారుల కు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈనెల 16వ తేదీ నుండి 19వ తేదీ వరకు క్షేత్రస్థాయి పరిశీలన చేసి, ఫ్లాగ్ షిప్ ప్రోగ్రాం లో తుది జాబితా తయారు చేయడం జరుగుతుందని, ఈనెల 21,22, 23 తేదీలలో 26 గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి, ఫ్లాగ్ షిప్ ప్రోగ్రాం లో లబ్ధిదారుల ఎంపిక కు ఆమోదం తెలపడం జరుగుతుందని, ప్రతి గ్రామ పంచాయతీ నోటీస్ బోర్డ్ లలో గ్రామ సభ జరుగు సమయాన్ని సూచించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో శ్రీధర్, ఎంఏవో గణేష్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పసుపు బోర్డు ఏర్పాటు చేయడం శుభపరిణామం

**పసుపు బోర్డు ఏర్పాటు అంశం వెనుకాల మాజీ ఎంపీ, ఎమ్మెల్సీ కవిత కృషి ఎంతో ఉంది**

**హైకోర్టు అడ్వకేట్,బి ఆర్ ఎస్ నాయకులు జె.డి సుమన్**

**కబురు న్యూస్, హైదరాబాద్, జనవరి 15 :**

పసుపు బోర్డు ఏర్పాటు అంశం పై గత 10 ఏండ్లలో నిజామాబాద్ మాజీ ఎంపీ, ప్రస్తుత ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కృషి ఎంతో ఉందని హైకోర్టు అడ్వకేట్, బి ఆర్ ఎస్ నాయకులు జె.డి సుమన్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....నిజామాబాద్ పసుపు బోర్డు ఏర్పాటు కై కవిత ఎంతగానో కృషి చేశారని గుర్తుచేశారు.ఎమ్మెల్యే ల బృందాన్ని తీసుకెళ్లడం,పసుపు పండించే రాష్ట్రాల సిఎంలతో లెటర్ లు ఇప్పించడం, ప్రధాని ని కలవడం,పార్లమెంట్ లో పలుమార్లు ప్రస్తావించడం,పసుపు బోర్డు ఏర్పాటు అంశాన్ని జాతీయ స్థాయిలో తీసుకెళ్లడం మరియు మద్దతు ధర కోసం హైదరాబాద్ లో పార్క్ హయత్ లో రైతులను తీసుకెళ్లి కేంద్రం నుండి వచ్చిన బృందానికి వినిపించడంలో ఆమె కృషి ఎంతో ఉందని అన్నారు.నిజామాబాద్ పసుపు



బోర్డు ప్రయత్నిస్తామని చాలాసార్లు అన్నారని, మొత్తానికి ప్రకటించడం శుభపరిణామం అన్నారు.అది రైతులు ఎప్పటినుంచో కోరుతున్నదని అయితే బోర్డు ప్రకటించడమే కాదు దానికి తగినన్ని నిధులు ఇవ్వాలని అలాగే పసుపుకి మద్దతు ధర లేదని పసుపుకి మద్దతు ధర వచ్చేలాగా ఈ బోర్డు ప్రయత్నం చేయాలన్నారు.దీంతోపాటు జీడి, కొబ్బరి, కాఫీ బోర్డులు, ఆయా పంటల ధరలు తగ్గినప్పుడు అవే స్వయంగా పంటను కొని అంతర్జాతీయ మార్కెట్లోకి ఎగుమతి చేసే పరిస్థితి ఉందని పసుపు విషయంలో ఈ బోర్డు కూడా అలా చేస్తే మంచిదని దీంతోపాటుగా పరిశోధన మరింత పెంచి రైతుకు ఉపయోగ పడాలని సూచించారు.భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద పసుపు ఉత్పత్తిదారు, వినియోగదారు, ఎగుమతిదారు కూడా.2022-23 సంవత్సరంలో 11.61 లక్షల టన్నులతో ప్రపంచంలో మూడింట రెండో వంతు పసుపు భారత్ ఉత్పత్తి చేయగా, పసుపులో ప్రపంచ వాణిజ్యంలో భారత్ కు 62% వాటా ఉందని, 2022-23లో భారత్ నుంచి వివిధ దేశాలకు 1.534 లక్షల టన్నుల పసుపు, పసుపు ఆధారిత ఉత్పత్తులు ఎగుమతయ్యాయన్నారు.అయితే

ఈ పసుపు బోర్డు ఏర్పాటు చేయడంలో మాత్రం రాజకీయ కోణం ఉందని, బి ఆర్ ఎస్ పార్టీ ఆడిగితేనో లేక కవిత అడిగితే మేము పసుపు బోర్డు ఇవ్వాలా అనే ఉద్దేశ్యంతోనే ఇన్ని రోజులు ఇవ్వలేదని అన్నారు.కానీ కవిత గారు నిజాయితీగా చేసిన పోరాటం కృషి ని కాదు అనలేమన్నారు. పసుపు బోర్డు ఏర్పాటు లో జాప్యం అయినా, రాజకీయ కోణం ఉన్న ఇప్పటికైనా ఏర్పాటు చేయడం అభినందనీయం తెలిపారు.

# తెలంగాణకు మద్దతు ఇవ్వండి...

**సెమీ కండక్టర్ల ఉత్పత్తిలో అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి**

**కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ కు మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తి**

**కబురు న్యూస్, హైదరాబాద్ జనవరి 15**

సెమీ కండక్టర్ల ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణను అగ్రస్థానంలో నిలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, కేంద్రం కూడా సహకరించాలని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖా మంత్రి అశ్విని వైష్ణవ్ ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి శ్రీధర్ బాబు కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా మంత్రి శ్రీధర్ బాబు బుధవారం కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ను ప్రత్యేకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణలో సెమీ కండక్టర్ల తయారీకి ముందుకొచ్చే పరిశ్రమలకు కల్పిస్తున్న ప్రోత్సాహకాలు, ఇతర అంశాలను మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. రాబోయే రోజుల్లో ఈ రంగంలో తెలంగాణ అగ్రస్థానంలో నిలుస్తుందని తెలిపారు. ఏఐ, సైబర్ సెక్యూరిటీకి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరించారు. పలు ప్రముఖ సంస్థలు తెలంగాణలో తమ డేటా సెంటర్లను ఏర్పాటు చేసేందుకు ముందుకొస్తాయని, ఇలాంటి తరుణంలో డేటా భద్రత కీలకంగా మారిందన్నారు. అందుకే 'నేషనల్ డిజాస్టర్ రికవరీ జోన్' ఏర్పాటు చేయడం ఆవశ్యమన్నారు. ఈ అంశంపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సెమీ కండక్టర్ మిషన్ పురోగతిపై ఆయన అభినందనలు తెలిపారు. వచ్చే నెల 24న హైదరాబాద్ లో నిర్వహించనున్న బయో ఏషియా సదస్సుకు హాజరు కావాలని కోరారు.

# చెక్కర కర్మాగారం కూడా పునఃప్రారంభం చేయాలి

**జీవన్ రెడ్డి ఎమ్మెల్సీ.**

**కబురు న్యూస్,హైదరాబాదు జనవరి 15**

ఉమ్మడి నిజామాబాద్ ప్రాంతం లో పసుపు పంట బాగా పండుతుందనీ రైతుల రెండు దశాబ్దాల పోరాటం ఫలించింది.నిజామాబాద్ కేంద్రం గా పసుపు బోర్డు ఏర్పాటు చేయాలని మొదటి నుండి డిమాండ్ ఉందన్నారు2022 లో కేంద్రం పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని కేంద్ర ప్రభుత్వం చెప్పిందనీ పసుపు బోర్డు ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నాము...కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే పసుపు బోర్డు ఏర్పాటు చేయాలని



మేము మొదట ప్రధాన మంత్రి కి లేఖ రాశామన్నారు.కేంద్రం మార్కెటింగ్ వ్యవస్థ,గోడాన్, కోల్డ్ స్టోరేజ్, మద్దతు ధర కల్పించాలి.చెక్కర కర్మాగారం కూడా పునఃప్రారంభం చేయాలనీలిగాంధీ భవన్ లో అన్వేష్ రెడ్డి సీడ్ కార్పొరేషన్ చైర్మన్.పసుపు బోర్డు ఏర్పాటు చేయడం వలన పసుపు పంట సాగు మరింత పెరుగుతుంది. పసుపు బోర్డు ఏర్పాటు చేయడం, పసుపు బోర్డు చైర్మన్ గా నిజామాబాద్ వ్యక్తి నీ నియమించడం మంచి పరిణామం. అన్నారుపసుపు బోర్డు కు ప్రత్యేక కార్యలయం ఏర్పాటు చేయాలి...ప్రత్యేక నిది కేటాయించాలి.పసుపు బోర్డు మేము కూడా పోరాటం చేసాము..మా ప్రభుత్వం తరపున మేము కేంద్రం కు లేఖ రాశామనీ రాష్ట్ర ప్రభుత్వం నుండి కూడా పసుపు బోర్డు కోసం కావాల్సిన పనులు చేస్తుంది కానీ నిన్న జరిగిన కార్యక్రమం కు రాష్ట్రం ప్రభుత్వం నీ ఆహ్వానించలేదు కేవలం బీజేపీ ప్రోగ్రాం లాగా చేశారన్నారు.

# ఓడబ్ల్యూపీ నిబంధనలు సడలించిన కెనడా.. భారతీయులకూ ఊరట!




కబురు న్యూస్, డెస్క్ జనవరి 15:
అంతర్జాతీయ విద్యార్థులు/ఉద్యోగుల భాగస్వాములకు ఇచ్చే ఓపెన్ వర్క్ పర్మిట్ నిబంధనలను సడలిస్తున్నట్లు కెనడా ప్రభుత్వం వెల్లడించింది.

కెనడాలోని అంతర్జాతీయ విద్యార్థులు/ఉద్యోగుల భాగస్వాములకు ఇచ్చే ఓపెన్ వర్క్ పర్మిట్లవీసా నిబంధనలను అక్కడి ప్రభుత్వం సడలించింది. నిబంధనలకు లోబడి, అర్హులైన భాగస్వాములు 21 జనవరి 2025 నుంచి వర్క్ పర్మిట్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపింది.కెనడా ఆర్థికవ్యవస్థ, కార్మిక శక్తికి ఊతమిచ్చేందుకు తీసుకున్న ఈ నిర్ణయం ద్వారా వేలాది మంది భారతీయులకు ప్రయోజనం కలగనున్నట్లు తెలుస్తోంది. తన పదవికి రాజీనామా చేయనున్నట్లు కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ప్రకటించిన కొన్ని రోజులకే ఈ ప్రకటన రావడం గమనార్హం. మార్చి 9న కెనడాకు కొత్త ప్రధాని..! అర్హత కలిగిన అంతర్జాతీయ విద్యార్థులు , విదేశీ కార్మికుల భాగస్వాములు ఈ ఓపెన్ వర్క్ పర్మిట్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. 16 నెలలు అంతకంటే ఎక్కువ కాల పరిమితి ఉన్న మాస్టర్స్, పరిశోధక లేదా ఎంపిక చేసిన ప్రొఫెషనల్ కోర్సుల్లో నమోదు చేసుకున్న వాళ్ల కుటుంబీకులకే ఈ సడలింపు వర్తిస్తుంది.
ఉద్యోగుల విషయానికొస్తే.. ఓడబ్ల్యూపీ కోసం దరఖాస్తు చేసుకునే సమయానికి ఉద్యోగి పని కాలపరిమితి కనీసం 16 నెలలు మిగిలి ఉండాలి. అయితే, విదేశీ కార్మికులపై ఆధారపడిన పిల్లలు మాత్రం ఇందుకు అర్హులు కాదు. అయినప్పటికీ.. మునుపటి నిబంధనల ప్రకారం ఆమోదం పొందిన వారు మాత్రం రెన్యూవల్ చేసుకొని దానిని కొనసాగించవచ్చు.

# సాయుధ ఘర్షణలు.. ప్రకృతి ప్రకోపాలు.. ప్రపంచానికి 'పంచ' ముప్పులివే..!

కబురు న్యూస్,డెస్క్ జనవరి 15:
ఈ ఏడాదికి సంబంధించి దేశాల మధ్య సాయుధ ఘర్షణలే ప్రపంచానికి అతిపెద్ద ముప్పుగా ప్రపంచ ఆర్థిక వేదిక పేర్కొంది. ఒకవైపు ఉక్రెయిన్- రష్యాల మధ్య యుద్ధం ఎంతకూ తెగడం లేదు. మరోవైపు గాజాపై ఇజ్రాయెల్ భీకర దాడులు కొనసాగుతున్నాయి. అదేవిధంగా ఆయా దేశాల మధ్య భౌగోళిక రాజకీయ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ పరిణామాల నడుమ.. 2025కు సంబంధించి దేశాల మధ్య సాయుధ ఘర్షణలే ప్రపంచానికి అతిపెద్ద ముప్పు అని ప్రపంచ ఆర్థిక వేదిక పేర్కొంది. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో డబ్ల్యూఈఎఫ్ సమావేశాల సందర్భంగా తన వార్షిక 'అంతర్జాతీయ నష్ట ప్రమాద నివేదిక'ను విడుదల చేసింది. 900 మంది నిపుణులు, విధానకర్తలు, పరిశ్రమాధిపతులను సర్వే చేసి దీన్ని రూపొందించింది. మొత్తం మీద వాతావరణ సంక్షోభాలను తక్షణ, స్వల్ప, దీర్ఘకాలిక ముప్పుగా పరిగణించింది.
దేశాల మధ్య సాయుధ ఘర్షణలు, విపత్కర వాతావరణ పరిస్థితులు, భౌగోళిక-వాణిజ్య వివాదాలు, తప్పుడు సమాచార వ్యాప్తి, సామాజిక విభజనలను ఈ ఏడాదికి సంబంధించి మొదటి ఐదు తీవ్ర ముప్పులుగా పేర్కొంది. వచ్చే రెండేళ్లలో తప్పుడు సమాచార వ్యాప్తిని అతిపెద్ద ముప్పుగా తేల్చింది. దీంతోపాటు ప్రకృతి ప్రకోపాలు, దేశాల సాయుధ ఘర్షణలు, సామాజిక విభజనలు, సైబర్ గూఢచర్యాలను స్వల్పకాలిక ముప్పులుగా వర్గీకరించింది.





పోలాండ్ సరిహద్దుల్లో రష్యా భీకర దాడి.. నాటో యుద్ధ విమానాలు రంగంలోకి..!
వచ్చే పదేళ్లలో వాతావరణ వైపరీత్యాలను తీవ్ర ముప్పుగా పరిగణించింది. జీవవైవిధ్య నష్టం-పర్యావరణ వ్యవస్థ పతనం, భూమి ఆవరణ వ్యవస్థల్లో మార్పులు, ప్రకృతి వనరుల కొరత, తప్పుడు సమాచార వ్యాప్తిని దీర్ఘకాలిక ముప్పులుగా పేర్కొంది.
భారత్ వంటి దేశాలు ప్రత్యామ్నాయ శక్తులుగా..
రాబోయే దశాబ్ద కాలంలో ప్రపంచ రాజకీయాల దృక్పథం విషయానికొస్తే.. చాలా మంది నేతలు బహుళ ధ్రువ, వికేంద్రీకరణ పరిస్థితులను ఆశిస్తున్నట్లు నివేదిక తెలిపింది. పాశ్చాత్య దేశాల ఆధిపత్యంలో క్షీణత కొనసాగుతుందని.. చైనా, భారత్, గల్ఫ్ దేశాల రూపంలో ప్రత్యామ్నాయ శక్తులు బలపడే అవకాశం ఉందని వెల్లడించింది. పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, దేశాల మధ్య విశ్వాసం సన్నగిల్లడం, వాతావరణ సంక్షోభాల వంటివి ప్రపంచానికి సవాళ్లుగా మారాయని డబ్ల్యూఈఎఫ్ ఎండీ మిరెక్ డుసెక్ తెలిపారు. పరస్పర సహకారాన్ని పెంపొందించుకోవడమా? లేదా సంక్లిష్టతలను ఎదుర్కోవడమా? అనేది నేతల చేతుల్లోనే ఉందన్నారు.

# భారత్, యూఎస్ ప్రయోజనాలను దెబ్బతీసే కుట్ర.. కేంద్రానికి నివేదిక

కబురు న్యూస్, డెస్క్ జనవరి 15:
భారత్, అమెరికా భద్రతా ప్రయోజనాలను దెబ్బతీసే దురుద్దేశంతో కొన్ని శక్తులు పని చేస్తున్న విషయాన్ని అత్యున్నత స్థాయి అధికారుల విచారణ కమిటీ గుర్తించింది. దర్యాప్తులో తెలిసిన అంశాలతో రూపొందించిన తుది నివేదికను తాజాగా భారత ప్రభుత్వానికి అందజేసింది. 2023 నవంబరులో ఏర్పాటైన ఈ కమిటీ విచారణకు అవసరమైన కీలక సమాచారాన్ని అమెరికా అధికారులు భారత్‌తో పంచుకున్నారు. కొన్ని వ్యవస్థీకృత నేర బృందాలు, ఉగ్రవాద సంస్థలు, మాదక ద్రవ్యాల ముఠాలు తదితరులు చేస్తున్న కార్యకలాపాల సమాచారాన్ని ఇచ్చిపుచ్చున్నారు.
ఈ సమాచారం ఆధారంగా భారత్‌లో ఏర్పాటైన విచారణ కమిటీ స్వతంత్రంగా దర్యాప్తు చేపట్టింది. యూఎస్ అధికారులు ఇచ్చిన లీడ్‌లు తీసుకొని కూపీ లాగింది. భారత్‌లోని పలు విచారణ సంస్థల్లో పని చేస్తున్న అధికారుల నుంచి కూడా విచారణ కమిటీ కీలక సమాచారం రాబట్టింది. పలు కేసులకు సంబంధించిన దస్త్రాలను నిశితంగా పరిశీలించింది. ఈ క్రమంలో యూఎస్ అధికారులు పూర్తి సహాయ సహకారాలు అందించారు. భారత్, అమెరికా అధికారులు పలు మార్లు ఇరు దేశాల్లో పర్యటించి తెలిసిన సమాచారాన్ని పంచుకున్నారు.
నౌకాదళంలోకి ఐఎన్ఎస్ సూరత్, నీలగిరి, వాఘ్‌షీర్.. జాతికి అంకితం చేసిన మోదీ



సుదీర్ఘ విచారణ అనంతరం అత్యున్నత స్థాయి అధికారుల విచారణ కమిటీ తమ నివేదికను భారత ప్రభుత్వానికి అందజేసింది. దేశ ప్రయోజనాలను దెబ్బతీసేందుకు కుట్ర పన్నిన ఓ వ్యక్తిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సూచించింది. విచారణ చేపడుతున్న క్రమంలో ఆ వ్యక్తి నేర సంబంధాలు, పూర్వాపరాలు బయటపడ్డాయని వెల్లడించింది. కావున వీలైనంత త్వరగా చట్టపరమైన చర్యలను తీసుకోవాలని కోరింది. ఇలాంటి నేరాలను అరికట్టేందుకు కట్టుదిట్టమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలని చెప్పింది. ప్రభుత్వ పరంగా కొన్ని విధానాలను మెరుగు పరచుకోవాల్సి ఉందని విచారణ కమిటీ సిఫారసు చేసింది. కొన్ని మార్పులు చేస్తే ఇలాంటి నేరాలపై భారత ప్రతిస్పందన సామర్థ్యం బలోపేతమవుతుందని వ్యాఖ్యానించింది.

## పోలాండ్ సరిహద్దుల్లో రష్యా భీకర దాడి.. నాటో యుద్ధ విమానాలు రంగంలోకి..!



కబురు న్యూస్, డెస్క్ జనవరి 15:
నాటో దేశమైన పోలాండ్ సరిహద్దుల్లో రష్యా భారీ స్థాయిలో దాడులు చేసింది. ఉక్రెయిన్‌కు చెందిన కీలక భవనాలను ధ్వంసం చేసింది.
పోలాండ్ సరిహద్దుల్లో ఉక్రెయిన్‌పై రష్యా నేడు భీకర దాడి చేసింది. కీలకమైన గ్యాస్, ఎరువుల సరఫరా కేంద్రాలే లక్ష్యంగా చేసుకొని మాస్కోకు చెందిన ఏడు టీయూ-22, ఆరు టీయూ-95 స్ట్రాటజిక్ బాంబర్లు బాంబు దాడులు చేశాయి. పోలాండ్ సరిహద్దుకు అత్యంత సమీపంలో రష్యా క్షిపణులు పడ్డాయి. దీంతో నాటో దళాలు అప్రమత్తమయ్యాయి. వెంటనే ఫైటర్ జెట్ విమానాలు గాల్లోకి ఎగిరాయి. నేలపై ఉన్న ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు అప్రమత్తమయ్యాయని నాటో ఆపరేషనల్ కమాండ్ హెడ్‌క్వార్టర్ నుంచి ప్రకటన వెలువడింది. ఉక్రెయిన్ ఎయిర్‌డిఫెన్స్ వ్యవస్థలు మొత్తం 40 క్షిపణుల్లో 30ని నేల కూల్చినట్లు అధ్యక్షుడు జెలెన్‌స్కీ వెల్లడించారు. వీటికి అదనంగా మరో 70 అటాక్ డ్రోన్లు కూడా దాడి చేశాయన్నారు. నాటో సదస్సులో మిత్ర దేశాలు ఇచ్చిన హామీలు ఇంకా కొన్ని అసంపూర్తిగానే ఉన్నాయన్నారు. ఎయిర్ డిఫెన్స్‌ల సరఫరాను వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు. మరోవైపు ఉక్రెయిన్ నేషనల్ గ్రిడ్‌లో సమస్య కారణంగా ఆరు ప్రదేశాల్లో అత్యవసర కరెంటు కోతలు విధిస్తున్నారు.
నిన్న రష్యాపై ఉక్రెయిన్ చేసిన దాడికి ప్రతీకారంగానే ఈ దాడి చోటు చేసుకొన్నట్లు రక్షణ నిపుణులు అంచనావేస్తున్నారు. ముఖ్యంగా బ్రిటన్ తయారీ స్ట్రామ్ షాడో, అమెరికా తయారీ ఏటీఏసీఎంఎస్‌లను కీవ్ వాడుతుండటంతో మాస్కో దళాలు ఇబ్బంది పడుతున్నాయి. మంగళవారం దాదాపు 14 క్షిపణులు, 200 డ్రోన్లతో రష్యాపై విరుచుకుపడింది. కెమికల్ ఫ్యాక్టరీలు, విద్యుత్తు కేంద్రాలను లక్ష్యంగా చేసుకొన్నాయి. తాము 2 మిలియన్‌డాలర్ల విలువైన స్ట్రామ్ షాడో క్షిపణులను కూల్చేసినట్లు రష్యా ప్రకటించింది.

## డొనాల్డ్ ట్రంప్‌నకు కోకా కోలా సర్‌ప్రైజ్ గిఫ్ట్..!



కబురు న్యూస్, డెస్క్ జనవరి 15:
కోక్ ప్రియుడైన అమెరికాకు కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు ఆ సంస్థ ఓ గిఫ్ట్ ఇచ్చింది. అమెరికాకు కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శీతలపానీయం కోకా కోలా ప్రియుడు. ఆయన రోజుకు 12 డైట్ కోక్‌లను అలవోకగా తాగేసేవారట. ఈవిషయాన్ని గతంలో న్యూయార్క్ టైమ్స్ పత్రిక పేర్కొంది. రెండోసారి ఆయన అమెరికా పగ్గాలను స్వీకరించనున్న వేళ కోకా కోలా ఓ సర్‌ప్రైజ్ గిఫ్ట్‌ను ఇచ్చింది. ట్రంప్ ప్రమాణస్వీకార కార్యక్రమం కోసం ప్రత్యేకంగా ఓ డైట్ కోక్ బాటిల్‌ను డిజైన్ చేసింది. ఆ కంపెనీ ఛైర్మన్, సీఈవో జేమ్స్ క్విన్సీ స్వయంగా దానిని తీసుకెళ్లి ట్రంప్‌నకు అందజేశారు. ఈవిషయాన్ని ట్రంప్ కమ్యూనికేషన్స్ డిప్యూటీ డైరెక్టర్ మార్గో మార్టిన్ ఎక్స్‌లో షేర్ చేశారు. ఈ బాటిల్ గ్రే, బ్లూ, రెడ్ లేబుల్‌పై 'అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ జే ట్రంప్ ప్రమాణస్వీకారం' అని రాసి ఉంది. 20 జనవరి 2025 అని తేదీ వేసి ఉంది. దీనిని ట్రంప్ గౌరవార్థం ఎరుపు రంగు బాక్స్‌లో పెట్టి ఇచ్చారు. దీంతోపాటు కోకా కోలా కంపెనీ 55 బిలియన్ డాలర్ల విలువైన ఆర్థిక కార్యకలాపాల్లో భాగమైందని, అమెరికాలో 8,60,000 ఉద్యోగాలను కల్పించిందన్న సమాచారం ఉన్న కార్డు ఉంది. "అధ్యక్ష ప్రమాణస్వీకార గౌరవార్థం ప్రత్యేకమైన బాటిల్ విడుదల చేసే దశాబ్దాల నాటి మా సంప్రదాయం కొనసాగుతోంది" అని పేర్కొన్నారు. గతంలో బరాక్ ఒబామా ప్రమాణస్వీకారం సందర్భంగా కూడా ప్రత్యేకమైన సీసాలను సిద్ధం చేసింది. ఆ తర్వాత అవి ఈబేలో ఒక్కోటి అత్యధికంగా 50 డాలర్ల వరకు ధర పలికింది.
డొనాల్డ్ ట్రంప్‌నకు డైట్ కోక్ తాగే అలవాటు చాలాకాలం నుంచి ఉంది. తాను అధ్యక్షుడిగా 2016లో బాధ్యతలు చేపట్టిన తర్వాత శ్వేతసౌధంలో ప్రత్యేక బటన్ ఏర్పాటుచేశారు. ఆయనకు అవసరమైనప్పుడు దానిని నొక్కితే డైట్ కోక్ తెచ్చి ఇచ్చేవారు. 'నేను దానిని నొక్కిన ప్రతిసారీ అందరూ కొంచెం భయపడతారు' అని జోక్ చేశారు. వాస్తవానికి ట్రంప్ మంచినీళ్లు తాగడం ఎప్పుడూ చూడలేదని యూఎఫ్‌సీ సీఈవో డానా వైట్ ఓ సందర్భంలో వెల్లడించారు. ఇటీవల కాలంలో ట్రంప్ రెగ్యులర్ కోక్ కూడా తాగుతున్నట్లు సన్నిహితులు చెబుతున్నారు.

## జాబిల్లి రేసు మరింత వేగవంతం.. రెండు లూనార్ ల్యాండర్లను పంపిన స్పేస్‌ఎక్స్

కబురు న్యూస్, డెస్క్ జనవరి 15:
చంద్రుడిపై అన్వేషణలో స్పేస్ ఎక్స్ తనవంతు పాత్ర పోషిస్తోంది. నేడు బ్లూ ఘోస్ట్-1, హకుటో-ఆర్2 పేరిట రెండు ల్యాండర్లను జాబిల్లి యాత్రకు ఆ సంస్థకు చెందిన ఫాల్కన్ 9 రాకెట్ నింగిలోకి చేర్చింది. ఫ్లోరిడాలోని నాసాకు చెందిన కెన్నడీ స్పేస్‌సెంటర్ నుంచి ఈ ప్రయోగం జరిగింది. బ్లూఘోస్ట్ ల్యాండర్‌ను ఫైర్‌ఫ్లై ఏరోస్పేస్ సంస్థ నిర్మించింది. ఇక హకుటో-ఆర్ మిషన్ 2ను ఐస్పేస్ నిర్మించాయి. ఈ రెండింటిలోనూ సైంటిఫిక్ పరికరాలు ఉన్నాయి. ఖగోళ అన్వేషణలో సమష్టిగా పనిచేయడంలో ఈ ప్రయోగం ఓ ముందడుగుగా భావిస్తున్నారు. ఈ రెండు ల్యాండర్లు వేర్వేరు దేశాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. నాసా చేపట్టిన కమర్షియల్ లూనార్ పేలోడ్ సర్వీసెస్‌లో ఫైర్‌ఫ్లైకు చెందిన బ్లూ ఘోస్ట్ అత్యంత కీలకమైంది. ఇది చంద్రుడిని చేరడానికి 45 రోజుల సమయం పడుతుందని అంచనా వేశారు. హకుటో ఆర్2ను జపాన్ కంపెనీ ఐస్పేస్ నిర్మించింది. ఇది చంద్రుడిపై ఉత్తర ధ్రువానికి చేరేందుకు నాలుగు నుంచి ఐదు నెలల సమయం పడుతుందని అంచనా వేస్తున్నారు. దీనిలో చంద్రుడిపై నమూనాలు సేకరించేందుకు ప్రత్యేక పరికరాన్ని కూడా ఉంచారు.

# సెంచరీలతో చెలరేగిన స్మృతి, ప్రతీకా.. 304 రన్స్ తేడాతో భారత్ భారీ విక్టరీ




**కబురు క్రీడలు, జనవరి 15:**

భారత మహిళల క్రికెట్ జట్టు.. వన్డేల్లో సరికొత్త రికార్డు క్రియేట్ చేసింది. ఐర్లాండ్‌తో రాజ్‌కోట్‌లో జరిగిన మూడవ వన్డేలో 304 రన్స్ తేడాతో భారీ విజయాన్ని నమోదు చేసింది. దీంతో సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసింది. గతంలో ఐర్లాండ్‌పైనే 2017లో 249 రన్స్ తేడాతో నెగ్గింది ఇండియా. అయితే ఇవాళ ఫస్ట్ బ్యాటింగ్ చేసిన భారత జట్టు.. నిర్ణీత ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 435 రన్స్ చేసింది. ఓపెనర్లు స్మృతి మంధాన, ప్రతీకా రావల్ సెంచరీలు చెలరేగారు. ఆ ఇద్దరూ తొలి వికెట్‌కు 233 రన్స్ జోడించారు.

స్టాండ్ ఇన్ కెప్టెన్ స్మృతి మంధాన.. వన్డేల్లో ఫాస్టెస్ట్ సెంచరీ నమోదు చేసింది. 70 బంతుల్లోనే ఆమె సెంచరీ కొట్టింది. 80 బంతుల్లో ఆమె 135 రన్స్ చేసింది. మంధాన ఇన్నింగ్స్‌లో 12 ఫోర్లు, ఏడు సిక్సర్లు ఉన్నాయి. మరో ఓపెనర్ ప్రతీకా రావల్.. వన్డేల్లో తొలి సెంచరీ చేసింది. 129 బంతుల్లో ఆమె 154 రన్స్ చేసి ఔటైంది. 12 పరుగుల వద్ద మంధాన ఇచ్చిన క్యాచ్‌ను కీపర్ క్రిస్టినా వదిలేసింది. ఇక ఆ తర్వాత స్మృతి తన పవర్ హిట్టింగ్‌తో చెలరేగింది.

భారీ టార్గెట్‌తో బరిలోకి దిగిన ఐర్లాండ్ ఏ దశలోనే పోరాట స్ఫూర్తిని ప్రదర్శించలేదు. వరుసగా ఆ జట్టు వికెట్లను కోల్పోయింది. ఐర్లాండ్ బ్యాటర్లలో ఫోర్బ్స్ 41, ప్రెండర్‌గాస్ట్ 36 రన్స్ చేశారు.




# చాంపియన్స్ ట్రోఫీ ఓపెనింగ్ సెర్మనీకి రోహిత్ శర్మ !



**కబురు క్రీడలు, జనవరి 15:**

చాంపియన్స్ ట్రోఫీని ఈసారి పాకిస్థాన్ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఆ టోర్నీ ప్రారంభోత్సవ వేడుక ఫిబ్రవరి 16వ లేదా 17వ తేదీన నిర్వహించే అవకాశాలు ఉన్నాయి. ఆ ఓపెనింగ్ సెర్మనీ ఈవెంట్‌కు భారత కెప్టెన్ రోహిత్ శర్మ హాజరవుతాడన్న నమ్మకం ఉందని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు తెలిపింది. కెప్టెన్ల ఫోటోషూట్ కోసం ఐసీసీ షెడ్యూల్ కోసం ఎదురుచూస్తున్నట్లు పీసీబీ తెలిపింది. కరాచీలో ఫిబ్రవరి 19వ తేదీ నుంచి టోర్నీ ప్రారంభంకానున్నది. అయితే ఇండియా తన మ్యాచ్‌లన్నీ దుబాయ్ వేదికగా ఆడనున్నది. ఫిబ్రవరి 20వ తేదీన బంగ్లాదేశ్‌తో ఇండియా ఫస్ట్ మ్యాచ్‌లో తలపడనున్నది. ప్రీ టోర్నీ ఈవెంట్లకు హాజరయ్యే కెప్టెన్లు, ఆటగాళ్లు, టీం అధికారులకు వీసా జారీ చేసేందుకు అన్ని క్లియరెన్సులు ఉన్నట్లు పీసీబీ తెలిపింది. దీని ఆధారంగా భారత కెప్టెన్ రోహిత్ శర్మతో పాటు ఇతర ఆటగాళ్లు కూడా ఆ లిస్టులో ఉన్నట్లు పీసీబీ అధికారి తెలిపారు. వార్మప్ మ్యాచ్‌ల షెడ్యూల్ ఆధారంగా ఓపెనింగ్ సెర్మనీ తేదీ ఫిక్స్ అయ్యే అవకాశాలు ఉన్నాయి.

# బయట అనుకునేవన్నీ నిజాలు కావు.. రిటైర్‌మెంట్‌పై భారత బౌలర్ అశ్విన్




**కబురు క్రీడలు, జనవరి 15:**

భారత స్టార్ బౌలర్ రవిచంద్రన్ అశ్విన్ ఆస్ట్రేలియా టూర్‌లో అనూహ్యంగా రిటైర్‌మెంట్ ప్రకటించి అందరికీ షాకిచ్చాడు. అయితే ఆయనకు అవమానం జరగడంవల్లే ఇలాంటి నిర్ణయం తీసుకున్నాడని సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం జరిగింది. మాజీ క్రికెటర్‌లు, క్రికెట్ విశ్లేషకులు కూడా నెట్టింట తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఫేర్‌వెల్ టెస్టు ఆడితే బాగుండేదని అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో వీటన్నింటిపై అశ్విన్ తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా స్పందించాడు. తన రిటైర్‌మెంట్ గురించి బయట అనుకొనేవన్నీ నిజాలు కాదని, ప్రస్తుత రోజుల్లో ఫ్యాన్ వార్ అనేది ఓ రేంజ్?లో ఉందని వ్యాఖ్యానించాడు. తాను బ్రేక్ కావాలని ఎప్పటి నుంచో అనుకుంటున్నానని, అందుకే ఈ సిరీస్ మధ్యలోనే బయటకి వచ్చేశానని చెప్పారు. తన రిటైర్‌మెంట్ ప్రకటన గురించి బయట రకరకాలుగా మాట్లాడుకుంటున్నారని, అందులో ఎలాంటి వాస్తవాలు లేవని అన్నారు. ఫేర్‌వెల్ మ్యాచ్ ఆడితే బాగుండునన్న మాజీల అభిప్రాయాలపై కూడా ఆయన మాట్లాడుతూ.. వ్యక్తిగతంగా ఇలాంటి ఫేర్‌వెల్ మ్యాచ్‌లకు తాను అంతగా ఇంపార్టెన్స్ ఇవ్వనని, అదేమంత ముఖ్యమైన విషయం కాదని అన్నాడు. ఒకవేళ నాకు అలాంటి ఛాన్స్ ఇవ్వాలని స్క్వాడ్‌లోకి తీసుకొని, తర్వాత సమీకరణాల కోసం తుది జట్టు నుంచి తొలగిస్తూ సంతోషంగా ఉండగలనా అని అశ్విన్ ప్రశ్నించాడు. అభిమానుల నోట ఈయన ఇంకా ఎందుకు..? అనే మాట రాకముందే ఆటకు ముగింపు పలకడం మంచిదనుకున్నానని ఆయన చెప్పాడు.

# అజిత్ హీరో మాత్రమే కాదు..
# అంతకుమించి!

- అసలు అజిత్ హీరోయేనా?
- అదేంటి గురూ అంత మాట అనేశావ్..
- మరి హీరో అంటే ఎలా ఉండాలి?
- అది కూడా నువ్వే చెప్పు..!

కబురు సినిమా జనవరి 15:
నల్లగా ఒత్తుగా ఉండే జుట్టు.. స్టైలిష్ లుక్కు.. సోషల్‌మీడియాలో ఫాలోయింగ్.. 'జై' కొట్టే అభిమానులు ఎంత తతంగం.. ఈయనేమో జుట్టుకు కనీసం రంగు కూడా వేయడా? డబ్బు కోసం ప్రకటనలు చేయడా? అద్భుతమైన నటుడా? అంటే అదీ కాదు... స్టైలిష్ సూపర్‌స్టారా అదీ కాదు.. పోనీ మాస్ హీరోనా? అయ్యో అదీ కాదే.. మరి అజిత్ ఎవరు?
అజిత్ అంటే అంతకుమించి.. అది నెరిసిన జుట్టు కాదు.. మెరిసిన జుట్టు.. యాక్టింగ్.. స్టైలింగ్.. మాసింగ్ వీటన్నింటికీ మించిన సెపరేట్ 'ట్రాకింగ్' అతనిది.. చెబుతా విను..



### ది రేసర్..
ఎవరైనా వాహనాన్ని గంటకు 100 కి.మీ, 150 కి.మీ. వేగంతో నడుపుతారు.. కానీ, అజిత్ కారు ఎక్కితే, గంటలకు 300 కి.మీ. వేగాన్ని దాటించగలడు. ఆ వేగాన్ని అదుపుచేయనూ గలడు. ఇక బైక్ రైడింగ్ అంటే అదొక ప్యాషన్. మనమేదో రైతు బజారుకు బండి వేసుకొని వెళ్లి కూరగాయలు తెచ్చినంత అలవోకగా, పుణె టు చెన్నై, హైదరాబాద్ టు చెన్నై షటిల్ సర్వీస్ చేసేస్తాడు. 18వ ఏట మొదలైన ఈ వ్యాపకం దేశ, విదేశాల్లో జరిగే రేసుల్లో పాల్గొనేలా చేసింది. ఈక్రమంలో ఒకటా, రెండా, 15 సర్జరీలు.. 5 వెన్నెముక గాయాలు. అయినా ఆగడు.. ఆపడు.. అజిత్ ఆలోచన భూమ్మీదే ఆగిపోలేదు. ఆకాశంలోనూ పయనించింది. విమానం నడపాలన్న కలను నెరవేర్చుకునేందుకు శిక్షణ కూడా తీసుకున్నారు. ఇటీవల దుబాయ్‌లో జరిగిన 24 హెచ్ కార్ రేసింగ్ పోటీల్లో అజిత్ జట్టు మూడో స్థానాన్ని కైవసం చేసుకుంది.

### ది ఫొటోగ్రాఫర్
అజిత్‌కు ఉన్న మరొక రూపం ఫొటోగ్రాఫర్. ఆయన ఇంట్లోకి వెళ్తే, పలు రకాల కెమెరాలు.. లెన్స్‌లు దర్శనమిస్తాయి. కెమెరా ముందు నటుడు అయితే, కెమెరా వెనక్కి వెళ్తే ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్ అయిపోతారు. ఏమాత్రం చిన్నబుచ్చుకోకుండా షూటింగ్‌కు వచ్చే స్టిల్ ఫొటోగ్రాఫర్లను అడిగి కొత్త కొత్త టెక్నిక్స్ తెలుసుకుంటారు. ఫొటోగ్రఫీ మ్యాగజైన్‌లు చదువుతారు. ప్రతి దాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తారు. లైటింగ్ ఎఫెక్ట్ గురించి కూడా బాగా తెలుసు. ఒకట్రెండు ఫొటోలు తీస్తే చాలు, అవే ఫైనల్ అయిపోతాయి. సినిమాలకు సంబంధించి ఫొటోలు తీసుకోవడమే కాదు, లైట్ బాయ్ దగ్గరి నుంచి హీరోయిన్ వరకూ సెట్‌లో ప్రతిఒక్కరినీ తన కెమెరాలో బంధిస్తారు. వాటిల్లో చక్కగా ఉన్న ఫొటోలను సెలక్ట్ చేసి, ఆ వ్యక్తులకు ఒక కాపీ పంపమని తన టీమ్‌కు చెబుతారు. చెన్నైలో ఎప్పటికైనా పెద్ద స్టూడియో పెట్టాలన్నది ఆయన కల అట.

### ది చెఫ్..
నటీనటులకు షూటింగ్ లేకపోతే విశ్రాంతి తీసుకుంటారు. కానీ, అజిత్ సెట్‌కు వెళ్తారు. ఉత్తినే వెళ్లరు. వెళ్లేటప్పుడు చికెన్ లేదా మటన్ స్వయంగా తీసుకొని వెళ్తారు. మిగిలిన టీమ్ షూటింగ్‌లో బిజీగా ఉంటే, ఈయన మాత్రం ప్రొడక్షన్ వాళ్లతో కలిసి వంట చేస్తారు. ఘుమఘుమలాడే బిర్యానీ, అండా బుర్జీ చేయడంలో ఆయన చేయి తిరిగిన నలభీముడు. ఒకసారి అజిత్ 'వేలాయుధం' షూటింగ్‌కు దగ్గర్లో విజయ్ సినిమా షూటింగ్ కూడా జరుగుతోంది. ఈ సంగతి తెలిసిన అజిత్ ఆ షూటింగ్ స్పాట్‌కు వెళ్లి వంట చేసి పెట్టారు. విజయ్ కూడా ఆ స్పెషల్ లంచ్ చేశారు. ఇక 'బిల్లా 2' షూటింగ్‌లో ఆయన వెంట తెచ్చుకున్న పోర్టబుల్ గ్రిల్‌పై చికెన్, కూరగాయలను స్వయంగా కాల్చి సెట్‌లో ఉన్న వారందరికీ పెట్టారట. కొన్నిరోజుల క్రితం మధ్యప్రదేశ్ వెళ్లిన ఆయన ఫ్రెండ్స్ కోసం ప్రత్యేకంగా బిర్యానీ వండిపెట్టారు. దీనికి సంబంధించిన ఓ వీడియో నెట్టింట వైరల్ అయింది.

### ది ఫ్లయర్
విమానం నడపాలన్నది కూడా అజిత్ కల అని చెప్పుకొన్నాం కదా! అందుకు శిక్షణ తీసుకుని సర్టిఫైడ్ పైలట్ అయ్యారు. బహుశా దేశంలో ఉన్న నటుల్లో పైలట్ లైసెన్స్ ఉన్న ఏకైక నటుడు అజితే కావచ్చు. అంతేకాదు, ఏరో మోడలింగ్ చేస్తున్నారు. ఇందులోభాగంగానే, మద్రాస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అజిత్‌ను 'హెలికాప్టర్ టెస్ట్ పైలెట్ అండ్ యూవీఏ సిస్టమ్ అడ్వైజర్'గా నియమించింది. ఈ పని కోసం అజిత్ విజిట్ చేసిన ప్రతీసారి రూ1,000 ఇస్తారట. చిన్నప్పటినుంచి ఏరో టాపిక్ అంటే ఇష్టం ఉన్న అజిత్ ఈ అసైన్‌మెంట్‌ను తనంతట తాను అడిగి టేకప్ చేశారు. డ్రోన్ టెస్టింగ్ అండ్ డిజైనింగ్‌లో తన సేవలు అందిస్తున్నారు. నిజ జీవితంలో శిక్షకుడిగా మారి ఎంఐటీ విద్యార్థులకు పైలట్ పాఠాలు నేర్పుతున్నారు.


### ది హ్యూమన్ బీయింగ్
అజిత్ నటుడు.. రేసర్.. ఫొటోగ్రాఫర్.. చెఫ్.. ఫ్లయర్.. అన్నీ కావచ్చు.. వీటన్నింటికీ మించి మంచి ఫిలాసఫర్. డబ్బుల కోసం పిచ్చి ప్రకటనలు చేయడు.. తన ఇంట్లో పనిచేసే వాళ్లకు సొంతంగా ఇల్లు కట్టించి ఇచ్చాడు. పార్టీలకు పబ్బులకు తిరగడు.. గాసిప్పులకు దొరకడు.. పేరు చివర స్టార్‌లు, బిరుదులు వద్దంటాడు.. ఇతరులకు సంబంధించిన విషయాల్లో జోక్యం వద్దంటాడు.. నీ హీరోకు జై కొడుతూ ఉంటే, నువ్వెప్పుడు పైకొస్తావు అంటూ సగటు అభిమానిని ప్రశ్నిస్తాడు.. మెకానిక్‌గా జీవితం ప్రారంభించి.. గార్మెంట్ ఎక్స్‌పోర్ట్‌లో చిరు ఉద్యోగం చేసి.. నటుడిగా అంచెలంచెలుగా ఎదిగాడు కాబట్టే, అజిత్‌కు జీవితం విలువ తెలుసు.. అందుకే ప్రతిక్షణం ఆనందించండి. ఆస్వాదించండి.. అంటాడు.



**ఇప్పుడు చెప్పు అజిత్ ఎవరు?**
**అజిత్.. అల్టిమేట్ స్టార్!**

## ప్రభాస్ 'కల్కి2' రిలీజ్.. అశ్వనీదత్ ఏం చెప్పారంటే!

కబురు సినిమా జనవరి 15:
ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'కల్కి 2898 ఏడీ' . గతేడాది విడుదలైన ఈ చిత్రం భారతీయ సినిమాకు అంతర్జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకొచ్చింది. ఇక ఈ సినిమాకు సీక్వెల్ ఉన్నట్లు ఇప్పటికే చిత్రబృందం వెల్లడించిన విషయం తెలిసిందే. తాజాగా ప్రముఖ నిర్మాత అశ్వనీదత్ ఓ ఇంటర్వ్యూలో 'కల్కి 2' గురించి మాట్లాడారు. అలాగే తన అల్లుడు, డైరెక్టర్ నాగ్‌అశ్విన్‌పై ఆసక్తికర కామెంట్స్ చేశారు."కల్కి 2' వచ్చే ఏడాది విడుదలవుతుంది. రెండో పార్ట్ మొత్తం కమల్‌హాసనే ఉంటారు. ప్రభాస్ , కమల్ హాసన్‌ల మధ్య సన్నివేశాలు ఉంటాయి. అమితాబ్ బచ్చన్ పాత్రకు కూడా ప్రాధాన్యం ఉంటుంది. ఈ మూడు పాత్రలే ఎక్కువగా కనిపిస్తాయి. వీళ్లే ఆ సినిమాకు మెయిన్. వీళ్లతో పాటు దీపికా పదుకొణె పాత్రకు కూడా ప్రాధాన్యం ఉంటుంది. కొత్త వాళ్లు ఉంటారని నేను అనుకోవడం లేదు. ఒకవేళ కథకు అవసరమైతే రెండో పార్ట్‌లో కొత్త వాళ్లు ఉండే అవకాశం ఉంది" అని అన్నారు.ఇక నాగ్‌అశ్విన్ గురించి అశ్వనీదత్ మాట్లాడుతూ.. మంచి దర్శకుడని కొనియాడారు. "మహానటి' సినిమా తీసే సమయంలో ఎక్కడా భయం లేకుండా షూటింగ్ పూర్తి చేశాడు. తర్వాత 'కల్కి' రూపొందించాడు. రెండూ సూపర్ హిట్‌గా నిలిచాయి. నాగ్ అశ్విన్‌కు జీవితంలో ఓటమనేది ఉండదని నేను నమ్ముతాను. అతడి ఆలోచనా విధానం, సినిమాలను తెరకెక్కించే తీరు చాలా గొప్పగా ఉంటాయి" అని చెప్పారు.వైజయంతి మూవీస్ పతాకంపై అశ్వనీదత్ 'కల్కి 2898 ఏడీ' చిత్రాన్ని నిర్మించారు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమా రూ.1000 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. ఆడియన్స్‌ను కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లిన ఈ చిత్రంలో అగ్ర నటులు అమితాబ్ బచ్చన్.. అశ్వత్థామగా, కమల్ హాసన్.. సుప్రీం యాస్కిన్‌గా ఆకట్టుకున్నారు. విజయ్ దేవరకొండ, దుల్కర్ సల్మాన్ అతిథి పాత్రలతో అలరించారు. బౌంటీ ఫైటర్ భైరవగా సందడి చేసిన ప్రభాస్ చివర్లో కర్ణుడిగా కనిపించి పార్ట్ 2పై మరిన్ని అంచనాలు పెంచేశారు.



## వరుస సినిమా ఆఫర్లు దక్కించుకుంటున్న బేబీ సినిమా బ్యూటీ..

కబురు సినిమా జనవరి 15:
'బేబీ' చిత్రంతో పాపులారిటీ తెచ్చుకుంది అచ్చ తెలుగమ్మాయి వైష్ణవి చైతన్య. తెలుగమ్మాయిలకు అవకాశాలు రావని కొందరు అంటుంటే.. ఈమె మాత్రం టాలెంట్ ఉంటే అవకాశాలు అవే వెతుక్కుంటూ వస్తాయని ప్రూవ్ చేస్తోంది. షార్ట్ ఫిల్మ్స్‌తో మొదలుపెట్టిన కెరీర్ ప్రస్తుతం వరుస సినిమాలతో దూసుకుపోతోంది. కథాబలంతో పాటు ఇంపార్టెన్స్ ఉండే పాత్రలనే ఎంచుకుంటోంది వైష్ణవి చైతన్య. తెలుగుతో పాటు తమిళ, కన్నడలోనూ వరుస చాన్సెస్ దక్కించుకుంటోంది.ఇప్పటికే రెండు తమిళ, కన్నడ సినిమాలకు వైష్ణవి సైన్ చేసింది. అలాగే సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఈమె.. తనకు సంబంధించిన ప్రతి చిన్న అంశాన్ని అభిమానులతో పంచుకుంటుంది. తాజాగా లంగా ఓణీలో పదహారణాల తెలుగు అమ్మాయిలా వైష్ణవి పోస్ట్ చేసిన ఫొటోలు వైరల్ అవుతున్నాయి.



Printed & Published and owned by K. Shiva Kumar Goud, Printing at Srinika Printers, Railway Kaman Track, Sony Function Haal Road, Nizamabd.(TS). Editor: K. Shiva Kumar Goud. Registration No. APTEL/1999/00110/, kabrueveningdaily9106@gmail.com